12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక :264 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి గురువారం 1 అక్టోబర్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :264 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI TTHU 1 OCTOBER 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur




- 93 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన విశాఖ పోర్టులో అసలేం జరుగుతోంది?
- దేశ ఆర్థిక వ్యవస్థకు వాణిజ్య ద్వారం... ఇప్పుడు పరిపాలనా వ్యవస్థపై ప్రశ్నలు
- కేంద్ర ప్రభుత్వ పరిధిలోని మేజర్ పోర్టా?.. కొందరు అధికారుల 'ప్రైవేట్ సామ్రాజ్యమా?'
- పైస్థాయి పెత్తనం కింద కిందిస్థాయి ఉద్యోగుల గొంతు నలిగిపోతోందా?
- కమర్షియల్ నిర్ణయాల్లో పారదర్శకత ఎంత?.. వ్యక్తిగత ప్రభావం ఎంత?
- బెర్త్ కేటాయింపు నుంచి కార్గో హ్యాండ్లింగ్ వరకు... నిర్ణయాల వెనుక అసలు వ్యవస్థ ఏమిటి?
- ఫైళ్లు తెరిస్తే కనిపించేది పారదర్శకతా?.. మరో కథా?

**'పెన్ పవర్' గ్రౌండ్ రిపోర్ట్ - - ఎపిసోడ్-1**

వివరాలు 2లో..

## రష్యా సైన్యంలో చేరొద్దు.. అది చాలా ప్రమాదకరం!

### భారతీయులకు కేంద్రం తీవ్ర హెచ్చరిక




- డబ్బు ఆశతో ప్రమాదకర మార్గంలో వెళ్లొద్దని సూచన
- పౌరసత్వం వదులుకుని మరీ కొందరు సైన్యంలో చేరుతున్నారని ఆందోళన
- ఇప్పటివరకు 139 మందిని సురక్షితంగా వెనక్కి రప్పించినట్లు వెల్లడి
- మిగిలిన వారిని రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని స్పష్టీకరణ

- మిగతా 2లో



## విమానాన్ని కూల్చివేసేందుకు యత్నించాడు

పెన్ పవర్ డెస్క్: ఫ్లైదుబాయ్ విమానంలోని ఓ పైలట్.. తోటి పైలట్‌ను కత్తితో పొడిచి, విమానాన్ని కూల్చివేసేందుకు యత్నిం చాడని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆరోపించారు. ప్రయాణికులు, సిబ్బంది కలిసి అతడిని కట్టడి చేసి.. పెను ప్రమాదాన్ని నివారించారని తెలిపారు.

- మిగతా 2లో

# మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

- విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం
- 120 ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం చూపినట్లు తెలిపిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 26,401 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ



పెన్ పవర్ డెస్క్:తమ ప్రభుత్వం 120 ఏళ్ల నాటి ఇళ్ల స్థలాల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని మకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొంత ఇల్లు అనేది పేదల జీవితకాల స్వప్నమని, దీని కోసం 40 నుంచి 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారు ఎందరో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 26,401 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఎన్టీఆర్

- మిగతా 2లో

## తిరుపతి నుంచి వారణాసికి 25 బైక్‌లు.. టీడీపీ నేతల సేవా సంకల్ప యాత్ర!

- సేవా సంకల్ప యాత్రను ప్రారంభించిన పల్లా శ్రీనివాసరావు
- తిరుపతి నుంచి వారణాసి వరకు బైక్ యాత్ర
- యాత్రలో పాల్గొంటున్న 25 మంది రైడర్లు
- టీఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో యాత్ర నిర్వహణ
- నాలుగు రాష్ట్రాల మీదుగా ఎనిమిది రోజుల ప్రయాణం

- మిగతా 2లో

పెన్ పవర్ డెస్క్:ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి నుంచి వారణాసి వరకు చేపట్టిన 'సేవా సంకల్ప యాత్ర'ను



## 'బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం'.. జగన్ మౌనంపై మంత్రి నిమ్మల ప్రశ్నలు



- వివేకా హత్యపై మంత్రి నిమ్మల తీవ్ర ఆరోపణలు
- కేసులో కీలక వ్యక్తుల మరణాలపై ప్రశ్నలు
- రూ.40 కోట్ల సుపారీ అంశాన్ని ప్రస్తావించిన మంత్రి
- ఈడీ అటాచ్‌మెంట్‌ను ప్రస్తావించిన నిమ్మల
- అజయ్ కల్లాం వాంగ్మూలాన్ని గుర్తుచేసిన మంత్రి

పెన్ పవర్ డెస్క్:వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ ఇచ్చిన వాంగ్మూలంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి

- మిగతా 2లో



## మోదీ-ట్రంప్ ఫోన్ కాల్.. వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

- వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ
- ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాల మార్పిడి
- ప్రపంచ శాంతి, భద్రతపై చర్చ
- సన్నిహిత సంబంధాలు కొనసాగించేందుకు అంగీకారం

పెన్ పవర్ డెస్క్:ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారత్–అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన అంశాలపై చర్చించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని సమీక్షించినట్లు మోదీ తెలిపారు. ట్రంప్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు. భారత్–అమెరికా సమగ్ర గ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సన్నిహితంగా కొనసాగాలని ఇరు దేశాల నేతలు అంగీకరించినట్లు తెలిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా ఇద్దరూ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ శాంతి, భద్రతను ముందుకు తీసుకెళ్లేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

### లోకేశ్.. తీసుకున్న నిర్ణయంతో ఎమ్మెల్యేలు డమ్మీలుగా మారిపోయారా?

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను టీడీపీ సీరియస్ గా తీసుకుంది. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికయిన తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో నారా లోకేశ్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. నారా లోకేశ్ ఇప్పటికే ఎమ్మెల్యేలందరికీ స్పష్టమైన ఆదేశాలు అందచేశారు. విజయం మన వైపే ఉండాలని చెప్పారు. అలాగే అభ్యర్థుల ఎంపికలోనూ ఎమ్మెల్యేలకు అవకాశం ఇవ్వకుండా కేంద్ర పార్టీ కార్యాలయమే బాధ్యతలను తీసుకోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయంశమైంది. ఎమ్మెల్యేలు తమకు అనుకూలురైన వారిని ఎంపిక చేస్తారన్న అనుమానం లోకేశ్ కు వచ్చినట్లుంది. అలాగయితే పార్టీ కోసం కష్టపడుతూ, జెండా పట్టుకున్న వారికి అన్యాయం జరుగుతుందని భావించి లోకేశ్ ఈ నిర్ణయం తీసుకున్నారంటున్నారు. కానీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు ఎవరైనా వారిని గెలిపించుకుని రావాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపైనే పెట్టి లోకేశ్ వారికి పెద్ద బాధ్యతలను అప్పగించారు.

**పార్టీ కార్యాలయంలోనే...**

అభ్యర్థుల ఎంపికపై మంత్రి నారా లోకేశ్ పార్టీ కార్యాలయాల వేదికగా పారదర్శకమైన కసరత్తు నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పార్టీ కేంద్ర కార్యాలయానికి మేయర్, ఛైర్మన్ల పేర్లను మూడింటిని పంపాలని, ప్రాధాన్యత క్రమంలో పంపాలని కోరారు. అలాగే కౌన్సిలర్ పేర్లను కూడా పంపాలని తెలిపారు. ప్రతి కౌన్సిలర్, మేయర్ , ఛైర్మన్ స్థానిక స్థానానికి ముగ్గురు సమర్థులైన అభ్యర్థుల పేర్లను పరిశీలన కోసం తెలపాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో వారి రాజకీయ నేపథ్యం, పార్టీ కోసం వారు చేసిన సేవలు, క్షేత్రస్థాయిలో ప్రజాబలం మరియు నిజాయితీకి పెద్దపీట వేయాలని లోకేశ్ స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను కేవలం వ్యక్తిగత సిఫార్సులకే పరిమితం చేయకుండా, పార్టీ కార్యాలయాల స్థాయిలో అధికారికంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగదని లోకేశ్ భావిస్తున్నారు.

**ఎమ్మెల్యేలు నిర్ణయించిన వారే...**

అయితే అభ్యర్థులను గెలిపించుకోవాలంటే ఎమ్మెల్యేలు తమకు అనుకూలురైన వారిని పోటీకి దింపి అవసరమైతే వారికి ఆర్థిక సాయాన్ని కూడా అందచేస్తారు. ఇలా పార్టీ కేంద్ర కార్యాలయం ఎంపిక చేస్తే ఎమ్మెల్యేలు ప్రచారానికే పరిమితమవుతారమోనన్న అనుమానం కూడా పార్టీ నాయకత్వంలో ఉంది. తమకు అనుకూలురైన వారైతే వచ్చే సాధారణ ఎన్నికల్లో తమకు కష్టపడి పనిచేస్తారని, అదే పార్టీ కేంద్ర నాయకత్వం ఎంపిక చేసిన వారయితే తమను ఎదిరించే అవకాశాలుంటాయన్న భావన కూడా ఎమ్మెల్యేల్లో ఉంది. ఎప్పుడైనా స్థానిక సంస్థలకు అభ్యర్థుల ఎంపిక ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే జరుగుతుంది. కానీ నారా లోకేశ్ నేడు ఆ పద్ధతిని పూర్తిగా మార్చేశారు. అయితే ఇది కూటమి అభ్యర్థుల ఎంపిక విజయానికి దోహదపడుతుందా? లేక ఇబ్బందులు ఎదురవుతాయా? అన్న ప్రశ్నలు కూడా లేవనెత్తుతున్నాయి. అక్టోబర్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, వాయిదా పడతాయనే తప్పుడు ప్రచారాలను నమ్మకుండా నాయకులు, శ్రేణులు పూర్తిస్థాపనతో సిద్ధంగా ఉండాలని నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. మొత్తం మీద నారా లోకేశ్ నిర్ణయంతో ఎమ్మెల్యేలు తాము డమ్మీలమయ్యామన్న భావనలో ఉన్నారు.

### రష్యా సైన్యంలో చేరొద్దు.. అది చాలా ప్రమాదకరం!

## భారతీయులకు కేంద్రం తీవ్ర హెచ్చరిక

రష్యా సైన్యంలో చేరడం అత్యంత ప్రమాదకరమని, అటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని భారత ప్రభుత్వం తన పౌరులను మరోసారి గట్టిగా హెచ్చరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రాణాలను పణంగా పెట్టవద్దని సూచించింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.గత రెండేళ్లుగా హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, కొందరు భారతీయులు రష్యా సైన్యంలో చేరుతున్నట్లు నివేదికలు అందుతున్నాయని విదేశాంగ శాఖ పేర్కొంది. అధిక ఆదాయం వస్తుందన్న ఆశతో కొందరు స్వచ్ఛందంగా రష్యా సైన్యంలో చేరి, ఆ తర్వాత సమస్యలు ఎదురైనప్పుడు భారత ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తున్నారని వివరించింది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే ధోరణి అని, ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం ప్రోత్సహించబోదని స్పష్టం చేసింది.తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం కొందరు భారతీయులు తమ భారత పౌరసత్వాన్ని వదులుకుని, రష్యా పాస్‌పోర్ట్ పొంది మరీ అక్కడి సైన్యంలో చేరుతున్న ఉదంతాలు తమ దృష్టికి వచ్చాయని విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి చర్యల వల్ల తలెత్తే ప్రాణాపాయ పరిస్థితులను పౌరులు గమనించాలని హితవు పలికింది.అనధికారిక ఏజెంట్లు, కొన్ని సంస్థలు సైతం అక్రమంగా రిక్రూట్‌మెంట్లు చేస్తున్నాయని, ఇటువంటి ఉద్యోగ ఆఫర్ల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని పౌరులకు విజ్ఞప్తి చేసింది. రష్యా సైన్యంలో ఉన్న భారతీయుల భద్రతతో పాటు, వారిని త్వరగా స్వదేశానికి రప్పించేందుకు రష్యా ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు 139 మంది భారతీయులను సురక్షితంగా వెనక్కి రప్పించామని, మిగిలిన సుమారు రెండు డజన్ల మందిని కూడా రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని విదేశాంగ శాఖ వెల్లడించింది.

# నాడు విశాఖకు 'మణిహారం'...
# నేడు ప్రశ్నల సుడిగుండం!

ఇన్వెస్టిగేషన్ టీమ్, పెన్ పవర్ విశాఖపట్నం, సెప్టెంబర్ 30

ఒకప్పుడు చిన్న సముద్ర రేవు... కాలక్రమంలో దేశ వాణిజ్యానికి కీలక ద్వారం...విశాఖ నగర అభివృద్ధితో విడదీయలేని బంధం... వేలాది కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారం... అదే విశాఖపట్నం పోర్టు. 1933లో ప్రారంభమైన ఈ ఓడరేవు ప్రయాణం తొమ్మిది దశాబ్దాలు దాటింది. నౌకలు వచ్చాయి... సరకు దిగింది... పరిశ్రమలు పెరిగాయి... ఉపాధి విస్తరించింది... విశాఖ నగర ఆర్థిక స్వరూపమే మారిపోయింది. ఇనుప ఖనిజం నుంచి బొగ్గు వరకు... ముడి చమురు నుంచి పెట్రోలియం ఉత్పత్తుల వరకు... ఎరువుల నుంచి ఇతర భారీ సరకు వరకు... సముద్రం నుంచి దేశ పారిశ్రామిక వ్యవస్థకు సరకు చేరే ప్రధాన ద్వారాల్లో విశాఖ పోర్టు తనదైన స్థానం సంపాదించుకుంది. అందుకే విశాఖకు పోర్టు అంటే కేవలం ఓడలు వచ్చిపోయే ప్రదేశం కాదు. అది ఉపాధి... అది వాణిజ్యం...అది పరిశ్రమ... అది నగర ఆర్థిక జీవనాడిలో ఒక భాగం.

**కానీ...**

ఇంతటి చరిత్ర కలిగిన సంస్థలో పరిపాలన, కమర్షియల్ నిర్ణయాలు, ఉద్యోగ వ్యవస్థపై ఇప్పుడు కొన్ని తీవ్రమైన ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఆ ప్రశ్నలకు సమాధానం వ్యక్తుల మాటల్లో కాదు. రికార్డుల్లో కనిపించాలి. అసలు పోర్టు ఎవరిది?..ముందుగా ఒక విషయం స్పష్టం... విశాఖపట్నం పోర్టు ఏ వ్యక్తికో, ఏ అధికారికో చెందిన ప్రైవేట్ సంస్థ కాదు... ఇది కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలోని మేజర్ పోర్ట్ అథారిటీ... మరి అలాంటి సంస్థలో... వ్యవస్థ కంటే వ్యక్తులు బలంగా మారుతున్నారన్న ఆరోపణలు ఎందుకు వినిపిస్తున్నాయి? అధికారిక నిర్ణయాలు నిర్దేశిత విధానంలోనే జరుగుతున్నాయా? లేక కొందరు అధికారుల విచక్షణకు అసాధారణ ప్రాధాన్యం ఏర్పడిందా? ఫైల్‌లో ఉన్న నిబంధనే తుది మాటా? లేక ఫైల్ పట్టుకున్న వ్యక్తే తుది మాటగా మారుతున్నారా?

**ఇదే 'పెన్ పవర్' పరిశీలనలో మొదటి ప్రశ్న.**

రూల్ బుక్ నడుస్తోందా? వ్యక్తుల మాట నడుస్తోందా? ప్రభుత్వ వ్యవస్థలో ప్రతి నిర్ణయానికీ ఒక ప్రక్రియ ఉండాలి. ఎవరు ప్రతిపాదించారు? ఎవరు పరిశీలించారు? ఎవరు సిఫారసు చేశారు? ఎవరు ఆమోదించారు? ఏ నిబంధన కింద ఆమోదించారు? ఆ నిర్ణయానికి సంబంధించిన రికార్డు ఎక్కడుంది? ఇవన్నీ సమాధానం చెప్పగలిగితేనే పరిపాలనపై నమ్మకం నిలుస్తుంది. అందుకే విశాఖ పోర్టులో కమర్షియల్ వ్యవహారాలకు సంబంధించిన నిర్ణయాలను కూడా ఇదే కొలమానంతో చూడాల్సి ఉంది. ఒకే రకమైన వ్యవహారంలో అన్ని కంపెనీలకూ ఒకే విధానం అమలవుతోందా? ఫైళ్ల పరిష్కారంలో అనవసర ఆలస్యాలు ఉన్నాయా? ఉంటే వాటికి రికార్డుల్లో కారణాలు నమోదు చేస్తున్నారా? ఎవరి సిఫారసుతో ఏ నిర్ణయం తీసుకున్నారన్నది స్పష్టంగా కనిపిస్తుందా? ఇవి ఆరోపణలు కావు. పారదర్శక పరిపాలనలో సమాధానం ఉండాల్సిన ప్రశ్నలు.

**కిందిస్థాయి ఉద్యోగుల గొంతు ఎక్కడ?**

పోర్టు అంటే కేవలం ఛైర్‌పర్సన్ కార్యాలయం కాదు. కేవలం ఉన్నతాధికారుల ఏసీ గదులు కాదు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగి నుంచి కార్యాలయంలో ఫైల్ నిర్వహించే సిబ్బంది వరకు --- వేల చేతుల సమిష్టి శ్రమతోనే వ్యవస్థ ముందుకు సాగుతుంది. అయితే... కిందిస్థాయి ఉద్యోగి పైఅధికారి నిర్ణయాన్ని ప్రశ్నించగలడా? నిబంధనలకు విరుద్ధంగా ఉందని భావించిన అంశంపై అభ్యంతరం నమోదు చేయగలడా? లేక ప్రశ్నిస్తే బదిలీ, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురవుతాయన్న భయం ఉందా? కొంతమంది ఉద్యోగుల నుంచి వినిపిస్తున్న 'బాసిజం', ఒత్తిళ్ల ఆరోపణల్లో వాస్తవం ఎంత? ఇక్కడ కూడా మాటలు కాదు... ఫిర్యాదులు, విజిలెన్స్ రికార్డులు, పరిపాలనా ఉత్తర్వులు, బదిలీ పత్రాలు, శాఖాపరమైన రికార్డులే నిజాన్ని తేల్చాలి.

**కమర్షియల్ విభాగం... అసలు కథ ఇక్కడే మొదలవుతోందా?**

ఒక భారీ కార్గో నౌక విశాఖ సముద్ర జలాల్లోకి వస్తోంది అనుకుందాం. అది పోర్టుకు రావడానికి ముందే ఒక పరిపాలనా ప్రక్రియ మొదలవుతుంది. నౌక వివరాలు... కార్గో వివరాలు...బెర్త్ లభ్యత...హ్యాండ్లింగ్ ఏర్పాట్లు... షిప్పింగ్ ఏజెంట్ వ్యవహారాలు... కమర్షియల్ అంశాలు... ఇలా అనేక స్థాయిల్లో నిర్ణయాలు ఉంటాయి.

**మరి ఈ నిర్ణయాల గొలుసులో ఎవరి పాత్ర ఎంత?**

అక్కడే అసలు కథ ఉంది. ఒక ఫైలు ఎక్కడ మొదలవుతోంది? ఎన్ని టేబుళ్లు దాటుతోంది? ఎవరు వ్యాఖ్యలు రాస్తున్నారు? ఎవరు సిఫారసు చేస్తున్నారు? చివరకు నిర్ణయం ఎవరు తీసుకుంటున్నారు? అధికారికంగా ఒకరికి ఉన్న అధికారం ఎంత? ఆచరణలో వారి ప్రభావం ఎంత? ఈ రెండింటి మధ్య వ్యత్యాసం ఉందా?

**బెర్త్ కేటాయింపు... ఎవరి నిర్ణయం?**

పోర్టులో బెర్త్ అంటే వ్యాపారపరంగా అత్యంత కీలకమైన అంశం. నౌక వేచి ఉండే ప్రతి గంటకూ ఆర్థిక విలువ ఉంటుంది. అందువల్ల బెర్త్ కేటాయింపులో పారదర్శకత అత్యంత కీలకం. ఏ నౌకకు ఎప్పుడు బెర్త్ ఇచ్చారు? దానికి ముందు ఎన్ని నౌకలు వేచి ఉన్నాయి? ప్రాధాన్యత నిర్ణయించడానికి ఉపయోగించిన ప్రమాణాలేమిటి?ఏదైనా నౌకకు ప్రాధాన్యత ఇచ్చినట్లయితే దానికి రికార్డుల్లో కారణముందా? ఈ వివరాలను తేదీలు, సమయాలు, నౌకల వారీగా పరిశీలిస్తే చాలా ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయి.

**కంపెనీ మారితే నిబంధన మారుతుందా?**

ఇది మరో కీలకమైన ప్రశ్న. ఒకే తరహా కార్గో... ఒకే తరహా పరిస్థితులు... వేర్వేరు కంపెనీలు. అప్పుడు నిర్ణయాలు కూడా ఒకే విధంగా ఉంటున్నాయా? లేక ఒక కంపెనీ ఫైలు వేగంగా కదిలి మరో కంపెనీ ఫైలు ఆలస్యమవుతోందా? అలా జరిగితే కారణం ఏమిటి? సాంకేతిక సమస్యా? పత్రాల లోపమా? బెర్త్ అందుబాటులో లేకపోవడమా? లేక మరేదైనా కారణమా? ఫైల్ నోటింగ్స్ ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలవు.

**'ప్రైవేట్ సామ్రాజ్యం' అన్న ఆరోపణ ఎందుకు?**

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఒక మేజర్ పోర్టును "కొంతమంది అధికారుల ప్రైవేట్ సామ్రాజ్యం"గా అభివర్ణించడం చాలా తీవ్రమైన ఆరోపణ. అందుకే దానిని నినాదంగా వదిలేయడం కాదు... పరీక్షించాలి. ఒక అధికారి తనకు చట్టబద్ధంగా ఉన్న అధికార పరిధిలోనే పనిచేస్తున్నారా? లేక అధికార పరిధిని మించి నిర్ణయాలపై ప్రభావం చూపుతున్నారా? ఒక వ్యక్తి లేకుండా ఫైలు ముందుకు కదలదన్న పరిస్థితి నిజంగా ఉందా? అలా ఉంటే దానికి రికార్డు ఆధారం ఏమిటి? లేక ఇవన్నీ అసంతృప్తితో వస్తున్న ఆరోపణలేనా? రెండు అవకాశాలనూ సమానంగా రికార్డుల ముందు నిలబెట్టాల్సిందే.

**విజిలెన్స్ ఏం చెబుతోంది?**

ఇంతటి ప్రశ్నలు వినిపిస్తున్నప్పుడు మరో కీలక అంశం విజిలెన్స్. కమర్షియల్ వ్యవహారాలపై గతంలో ఫిర్యాదులు వచ్చాయా? ఏ అధికారిపైనైనా లిఖితపూర్వక ఫిర్యాదులు నమోదయ్యాయా? వాటిపై ప్రాథమిక పరిశీలన జరిగిందా? ముగిసిన ఫిర్యాదుల ఫలితం ఏమిటి? పెండింగ్‌లో ఉన్నవి ఎన్ని? ఫిర్యాదులు లేకపోతే --- ఆరోపణలకు మూలం ఏమిటి? ఇవన్నీ తెలుసుకోవాల్సిన అంశాలే.

పెన్ పవర్ ఎవరికీ ముందే తీర్పు ఇవ్వడం లేదు, ఈ కథనంలో అత్యంత ముఖ్యమైన అంశం ఇదే. ఏ అధికారినీ ముందుగానే దోషిగా ప్రకటించడం 'పెన్ పవర్' లక్ష్యం కాదు. అదే సమయంలో ఒక ప్రభుత్వ సంస్థలో పరిపాలన, కమర్షియల్ నిర్ణయాలు, ఉద్యోగులపై ఒత్తిళ్లు లేదా వ్యక్తిగత ప్రభావం గురించి ప్రశ్నలు తలెత్తినప్పుడు వాటిని పట్టించుకోకుండా వదిలేయడం కూడా జర్నలిజం కాదు. ఆరోపణ వస్తే ప్రశ్నిస్తాం. సమాధానం కోరుతాం. రికార్డు వెతుకుతాం. రెండు వైపుల వాదన తీసుకుంటాం. ఆ తర్వాత వాస్తవాన్ని పాఠకుడి ముందుంచుతాం.

**అదే ఈ గ్రౌండ్ రిపోర్ట్ ఉద్దేశం.**

93 ఏళ్ల ప్రతిష్ఠ...ఒక్కరి సొత్తు కాదు! విశాఖ పోర్టు ప్రతిష్ఠ ఏ ఒక్క అధికారి కంటే పెద్దది. ఏ ఒక్క విభాగం కంటే పెద్దది. ఏ ఒక్క షిప్పింగ్ కంపెనీ కంటే పెద్దది. ఎందుకంటే ఇది ప్రజా వ్యవస్థ. దేశ వాణిజ్య ప్రయోజనాలతో ముడిపడిన సంస్థ. అందుకే ఆరోపణలు అవాస్తవమైతే వాటిని రికార్డులతో ఖండించాలి. నిజమైతే బాధ్యులపై చర్య తీసుకోవాలి. కానీ... మౌనం మాత్రం సమాధానం కాదు.

'పెన్ పవర్' అడుగుతున్న ప్రశ్నలు

విశాఖ పోర్టులో వ్యవస్థ బలంగా ఉందా?.. వ్యక్తులు బలంగా ఉన్నారా? రూల్ బుక్ నడుస్తోందా?.. కొందరి మాటే రూల్‌గా మారుతోందా? కమర్షియల్ నిర్ణయాల్లో అందరికీ సమాన అవకాశముందా? బెర్త్ కేటాయింపులో ప్రతి నిర్ణయానికీ రికార్డు ఆధారం ఉందా? కిందిస్థాయి ఉద్యోగులు స్వేచ్ఛగా తమ అభిప్రాయం చెప్పగలుగుతున్నారా?విజిలెన్స్‌కు అందిన ఫిర్యాదులు ఏమయ్యాయి? కమర్షియల్ ఫైళ్లను బయటపెడితే కనిపించేది పారదర్శకతా?.. లేక ఇప్పటివరకు బయటకు రాని మరో కథా? సమాధానాలు ఊహల్లో వద్దు. రికార్డుల్లో కావాలి.

**అందుకే... మొదలైంది 'పెన్ పవర్' గ్రౌండ్ రిపోర్ట్!**

**ఎపిసోడ్--2లో...**

**"కమర్షియల్‌లో ఎవరి మాట నడుస్తోంది?"**

**నౌక రాక నుంచి బెర్త్ కేటాయింపు వరకు...**

**కార్గో హ్యాండ్లింగ్ నుంచి కమర్షియల్ నిర్ణయాల వరకు...**

**ఫైలు ఎవరి టేబుల్‌పైకి వెళ్తుంది?**

**ఎవరు సిఫారసు చేస్తారు?**

**తుది నిర్ణయం ఎవరిది?**

**రికార్డులు ఏం చెబుతున్నాయి?**

**చదువుతూనే ఉండండి పెన్ పవర్ తెలుగు, హిందీ మరియు ఇంగ్లీష్ దిన పత్రికలు**

**ఈ కథనాలపై మీ వద్ద ఆధారాలు/ అభ్యాంతరాలు ఉంటే నేరుగా ఈ నెంబర్ లో కాంటాక్ట్ చేయండి : 9059465965**, mail id : editorpenpower@gmail.com

## 'బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం'.. జగన్ మౌనంపై మంత్రి నిమ్మల ప్రశ్నలు

- మొదటి పేజి తరువాయి

నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. వివేకా హత్యతో అంతిమంగా లబ్ధి పొందింది జగన్, ఆయన కుటుంబ సభ్యులు, అవినాష్‌రెడ్డి అని సునీల్ యాదవ్ చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు.మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిమ్మల మాట్లాడారు. సునీల్ యాదవ్ కోర్టులో తనకు ప్రాణహాని ఉందని చెప్పినా తాడేపల్లి ప్యాలెస్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తనను కాకుండా అంతిమ లబ్ధిదారులైన జగన్, అవినాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను విచారిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని సునీల్ చెప్పినట్లు తెలిపారు.

వివేకా హత్య కేసుతో సంబంధం ఉన్న పలువురు కీలక వ్యక్తులు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంపైనా మంత్రి ప్రశ్నలు లేవనెత్తారు. కసనూరు శ్రీనివాస్‌రెడ్డి, ఈసీ గంగిరెడ్డి, కువైట్ గంగాధర్‌రెడ్డి, డ్రైవర్ నారాయణ, వైఎస్ అభిషేక్‌రెడ్డి, వాచ్‌మెన్ రంగయ్య తదితరుల మరణాలపై సమాధానాలు రావాల్సి ఉందన్నారు.హత్యకు రూ.40 కోట్ల సుపారీ ఇచ్చినట్లు వచ్చిన అంశాన్ని కూడా నిమ్మల ప్రస్తావించారు. అంత పెద్ద మొత్తాన్ని ఇచ్చే ఆర్థిక సామర్థ్యం ఎర్ర గంగిరెడ్డి, శివశంకర్‌రెడ్డికి లేదని.. రాజకీయంగా లబ్ధి పొందిన జగన్ కుటుంబానికే ఆ సామర్థ్యం ఉందని ఆరోపించారు. సుపారీకి సంబంధించిన నగదులో రూ.40 లక్షలను ఈడీ అటాచ్ చేసిందని చెప్పారు. హత్య జరిగిన రోజు తెల్లవారుజామునే వివేకానందరెడ్డి చనిపోయిన విషయం జగన్‌కు తెలిసినా.. సాయంత్రం వరకు పులివెందుల వెళ్లకుండా హైదరాబాద్‌లో ఎందుకు ఉన్నారని మంత్రి ప్రశ్నించారు. నాటి ముఖ్య సలహాదారు అజయ్ కల్లాం సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఘటనాస్థలంలో రక్తపు మరకలను తొలగించి, గుండెపోటుగా ప్రచారం చేయడం ద్వారా ఆధారాలను మార్చేందుకు ప్రయత్నించారని నిమ్మల ఆరోపించారు. గతంలో సీబీఐ దర్యాప్తు కోరిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక విచారణను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు.దస్తగిరి, సునీల్ యాదవ్ వాంగ్మూలాలు, దర్యాప్తు సంస్థల నివేదికలు, గూగుల్ టేక్‌అవుట్ ఆధారాలు, ఈడీ అటాచ్‌మెంట్లు కేసులో కీలకంగా ఉన్నాయని మంత్రి అన్నారు. నిందితులు తనపై ఆరోపణలు చేస్తున్నా జగన్ స్పందించకపోవడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా వివేకా హత్యపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని నిమ్మల డిమాండ్ చేశారు.

## తిరుపతి నుంచి వారణాసికి 25 బైక్‌లు.. టీడీపీ నేతల సేవా సంకల్ప యాత్ర!

- మొదటి పేజి తరువాయి

ఆయన ప్రారంభించారు. 25 మంది బైక్ రైడర్లు ఈ యాత్రలో పాల్గొంటున్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఆదేశాలు, మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు టీడీపీ విద్యార్థి విభాగం (టీఎన్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహిస్తున్నారు.తిరుపతిలోని అలిపిరి నుంచి శ్రీవారి ఆశీస్సులతో ప్రారంభమైన ఈ యాత్ర.. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ మీదుగా సాగనుంది. సుమారు ఎనిమిది రోజుల పాటు కొనసాగి అక్టోబర్ 8న వారణాసికి చేరుకోనుంది. ఆయా రాష్ట్రాల్లో భాజపా నాయకులు యాత్రకు స్వాగతం పలకనున్నారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు, యువ నేతలు కూడా ఇందులో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో నిబద్ధతతో పనిచేసే నాయకత్వానికి నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు నిదర్శనమని అన్నారు. సమాజ నిర్మాణం, ప్రజా సేవ కోసం నిరంతరం

కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు.అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడుల ఆకర్షణకు కృషి చేస్తున్నామని పల్లా తెలిపారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యమని చెప్పారు. మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను గుర్తిస్తూ నిర్వహిస్తున్న ఈ యాత్రలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. యాత్రలో పాల్గొంటున్న బైక్ రైడర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

## మోదీ-ట్రంప్ ఫోన్ కాల్.. వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

- మొదటి పేజి తరువాయి

చర్చించారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు పునరుద్ఘాటించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అలాగే భవిష్యత్తులోనూ పరస్పరం సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది.భారత్–అమెరికా సంబంధాల్లో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల వంటి రంగాలు ముఖ్యమైనవిగా కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం సమగ్ర ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లో లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియా–యూఎస్ ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ పేర్కొంటోంది. గతంలోనూ మోదీ, ట్రంప్ పలుమార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో జీ7 సదస్సు సందర్భంగా ఇద్దరూ భేటీ అయి భారత్–అమెరికా సంబంధాలపై చర్చించినట్లు విదేశాంగ శాఖకు సంబంధించిన వివరాలను ఉటంకిస్తూ తాజా నివేదికలు తెలిపాయి.

## మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

- మొదటి పేజి తరువాయి

జిల్లాలో లబ్ధిదారులకు సగటున 130 గజాల స్థలానికి పట్టాలు అందించినట్లు చెప్పారు. ఇది పేదల ఆత్మగౌరవానికి కట్టబెట్టిన పట్టాభిషేకమని, వారి చిరకాల వాంఛను నెరవేర్చామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఇప్పుడు జెట్ స్పీడ్‌తో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తోందని చంద్రబాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం ప్రతీ పేదవాడికి న్యాయం చేసేందుకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు విశాఖ, మంగళగిరి, విజయవాడ కార్యక్రమాలతో కలిపి సుమారు 60,000 పట్టాలు పంపిణీ చేశామని, వాటి విలువ సుమారు రూ.52,000 కోట్లు ఉంటుందని వివరించారు. లబ్ధిదారులు ఈ ఆస్తిని అమ్ముకోవద్దని, భవిష్యత్ కోసం కాపాడుకోవాలని సూచించారు.మహిళల కోసం 'స్త్రీ శక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో ఏసీ బస్సులను కూడా కొనుగోలు చేసి వాటిలోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

## విమానాన్ని కూల్చివేసేందుకు యత్నించాడు

- మొదటి పేజి తరువాయి

అసమాన ధైర్యసాహసాలు, సమయస్ఫూర్తి ప్రదర్శించి.. ఎంతోమంది ప్రాణాలను కాపాడారని, వారికి సెల్యూట్ చేస్తున్నట్లు నెతన్యాహు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాడికి పాల్పడిన పైలట్‌ను సౌదీ అరేబియా పోలీసులు అరెస్టు చేశారని వెల్లడించారు. దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌కు బయల్దేరిన ఫ్లైదుబాయ్ విమానంలో కెప్టెన్‌పై కో–పైలట్ కత్తితో దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

# భక్తుల సౌకర్యాలే ధ్యేయం.. తిరుమలలో అభివృద్ధికి కొత్త బాట

**టీటీడీలో పలు నూతన అభివృద్ధి పనులకు శ్రీకారం.. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 30:**

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టిన పలు నూతన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

తిరుమలకు విచ్చేసే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో



మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి మంత్రులు, సహచర శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, టీటీడీ బోర్డు సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికి ఆధ్యాత్మిక ప్రశాంతతతో పాటు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

**ఏడుకొండలవాడి సేవలో.. భక్తుల సంక్షేమమే లక్ష్యంగా:**

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనార్థం దేశ, విదేశాల నుంచి తరలివచ్చే భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు తిరుమల అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం, టీటీడీ సమన్వయంతో చర్యలు చేపడుతున్నాయి. స్వామివారి సేవలో, ప్రజల సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు పేర్కొన్నారు.

# 16, 21 డివిజన్ లో కూటమి ప్రభుత్వశీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమలను ప్రజలకు విస్తృత ప్రచారం - విజయలక్ష్మి గునుకుల-జనసేన



**నెల్లూరు సెప్టెంబర్ 30 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

నెల్లూరు సిటీ: పాత 16, కొత్త 21వ డివిజన్‌లో జనసేన నాయకులు కిషోర్ గునుకుల, గునుకుల విజయలక్ష్మి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కొనసాగుతున్న ప్రచారం ఈరోజు కూడా యథావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక కుటుంబాలతో మమేకమై ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

ప్రచారంలో స్థానికులు జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పారదర్శక పాలన, ప్రజా సంక్షేమంపై దృష్టి గురించి చర్చించారు. అలాగే 'పల్లె పండుగ 3.0' ద్వారా భారీ స్థాయిలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడాన్ని కూటమి ప్రభుత్వ అభివృద్ధి ప్రాధాన్యతకు నిదర్శనంగా పేర్కొన్నారు.

నెల్లూరు సిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దే దిశగా, నగరాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలతో పాటు అమరావతి నిర్మాణంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే శ్రీ పొంగూరు నారాయణ కార్యక్రమాలపై కూడా ప్రచారంలో వివరించారు.

అదేవిధంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజన్, దీర్ఘకాలిక అభివృద్ధి ఆలోచన,దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వ



సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని,కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రానికి అందుతున్న సహకారం గురించి కూడా స్థానికులతో చర్చించారు.

కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమం, సమపాలనకు మద్దతుగా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి తరఫున ఎవరు అభ్యర్థులుగా నిలిచినా వారికి తమ మద్దతు ఉంటుందని, అభివృద్ధి కొనసాగేందుకు తామంతా కూటమి అభ్యర్థులను గెలిపిస్తామని తెలిపారు.

ఈ ప్రచార కార్యక్రమంలో గునుకుల విజయలక్ష్మితో పాటు కుమారి, విజయ, ప్రవల్లిక, ప్రశాంతి, సుప్రియ, బాలాజీ, ఆమని తదితరులు పాల్గొన్నారు.

# మా జెండా అజెండా ఒక్కటే నెల్లూరు రూరల్ అభివృద్దే.

**భవిష్యత్తులో నెల్లూరు రూరల్ ను మరింత అభివృద్ధి చేస్తాం.**
**మీరు వేసే ఓటుతో మేమింకా ఉత్సాహంగా పనిచేస్తాం.**
**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.**

**నెల్లూరు సెప్టెంబర్ 30 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పాత వెల్లంటి గ్రామంలో 56 లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ. రోడ్డు మరియు కొండ్లపూడి గ్రామంలో 39 లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ. రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నెల్లూరు ఏఎంసీ ఛైర్మెన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ, గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాము. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నాం. తెలుగుదేశం పార్టీ



అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సుల్లతో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ లో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి విజయాన్ని అందించండి. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఛైర్మెన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, తెలుగుదేశం పార్టీ



నాయకులు కుండా మురళి కుమార్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జనార్దన్ రెడ్డి, జి.మహేష్, జి .సురేంద్ర, జి.శ్రీనివాసులు, వి.సుమన్, ఆర్.రత్నం, ఆర్.అంజయ్య, ఆర్.పద్మాకర్, పెంచల నారాయణ, పాదర్తి మస్తానయ్య, తాడిపట్టి రామాంజనేయ, పాదర్తి అశోక్, గుంజి వెంకటరత్నం, ఒంటేరు విజయ్ కుమార్ , ఒంటేరు రవి, కరణం అశోక్ , అల్లం ప్రవీణ్, అల్లం సునీల్, అల్లం, అల్లం పెంచలయ్య, అల్లూరు పుల్లా రెడ్డి, బత్తల మహేష్, బత్తల శేఖర్, , గంధం మహేష్, పఠాన్ ఖాదర్ వల్లి, కూకటి వెంకటేశ్వర్లు, కొప్పుల చిన్నబ్బాయ, సయ్యద్ ఇలియాస్, రమేష్, వెంకటేశ్వర్లు, సుధాకర్, ఉదయ్ భాస్కర్, పిడుగు సాయి, సిపిఎం నాయకులు చెంచయ్య, నారాయణ, సుబ్రహ్మణ్యం, మస్తానయ్య, రామచంద్రయ్య మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వారణాసి సేవా సంకల్ప బైక్ యాత్రకు శ్రీకాళహస్తిలో ఘన స్వాగతం

**ఏపీ సీడ్స్ కూడలి వద్ద టీడీపీ శ్రేణుల సందడి.. ఘనంగా స్వాగతించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 30:**

వారణాసి సేవా సంకల్ప బైక్ యాత్ర శ్రీకాళహస్తి పట్టణానికి చేరుకున్న సందర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు ఏపీ సీడ్స్ కూడలి వద్ద ఘన స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా హాజరయ్యారు.

బైక్ యాత్రకు స్వాగతం పలుకుతూ నాయకులు, కార్యకర్తలు ఆధ్యాత్మిక నినాదాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా "ఓం నమశ్శివాయ.. ఓం నమో వెంకటేశాయ.." అంటూ భక్తి శ్రద్ధలతో నినాదాలు చేశారు. శ్రీకాళహస్తి ఆధ్యాత్మిక నేపథ్యానికి అనుగుణంగా కార్యక్రమం భక్తి వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, శ్రీకాళహస్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు. బైక్ యాత్రకు ఘన స్వాగతం పలికి యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రావూరి సతీష్ నాయుడు కర్మక్రియలకు హాజరైన ఎమ్మెల్యే బొజ్జల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు పరామర్శ

**ఏర్పేడు పెన్ పవర్ ,సెప్టెంబర్ 30:**

మండలంలోని మునగలపాలెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన రావూరి సతీష్ నాయుడు కర్మక్రియల కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరై, ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా సతీష్ నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, మండల సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని సతీష్ నాయుడు చిత్రపటానికి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ఈ కష్ట సమయంలో



అండగా ఉంటామని నాయకులు, కార్యకర్తలు భరోసా కల్పించారు.

# ముక్కంటి సన్నిధిలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్



**శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు.. రాష్ట్ర ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు**

**శ్రీకాళహస్తి,పెన్ పవర్, సెప్టెంబర్ 30:**

తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, జనసేన పార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాస్ శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి శ్రీ జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఆలయ మర్యాదల ప్రకారం స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం బొలిశెట్టి శ్రీనివాస్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ముక్కంటి సన్నిధిలో ఆధ్యాత్మిక వాతావరణంలో కొంతసేపు గడిపిన ఆయన రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్‌తో పాటు జనసేన పార్టీ నాయకులు మాధవ్ మహేష్, జయప్రకాష్ తదితరులు బొలిశెట్టి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే జైలుకే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శారదా బాయి



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 30**

నంద్యాలలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లో పిసిపిఎన్డిటి డిఎల్ఎసి కమ టి మీటింగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శారద బాయి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

**ఈ సందర్భంగా డాక్టర్ శారదాబాయి మాట్లాడుతూ**

ప్రైవేటు ఆసుపత్రులు స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే నిర్వాహకుల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు జైలు శిక్షలు తప్పదని హెచ్చరించారు. చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం ప్రోత్సహించడం నేరమన్నారు. సమాజానికి ప్రస్తుత పరిస్థితుల్లో ఆడబిడ్డ ముఖ్యమని ఆడబిడ్డను రక్షించే బాధ్యత సమాజంలోని ప్రతి పౌరునికి ఉందని తెలియజేశారు స్కానింగ్ సెంటర్లలో ధరల బోర్డులు ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లైన డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్ కుమార్, జిల్లా ఎక్స్టెన్షన్ అండ్ మాస్ మీడియా అధికారి మల్లేపల్లి పామన్న. డాక్టర్ సలీమున్నీసా బేగంనంద్యాల బర్డ్ ఎన్జీవోప్రతినిధి వినయ్ బాబు, వంశీ పాల్గొన్నారు

# ముక్కంటి సన్నిధిలో 'సేవా సంకల్ప్' యాత్ర.. యాత్రికులకు ఎమ్మెల్యే బొజ్జల ఆత్మీయఆతిథ్యం

**యువత దేశ సేవా స్ఫూర్తి అభినందనీయం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి,పెన్ పవర్, సెప్టెంబర్ 30:**

శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులతో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకుని చేపట్టిన 'సేవా సంకల్ప్ బైక్ యాత్ర' బృందానికి శ్రీకాళహస్తిలో ఘన స్వాగతం పలకడం ఎంతో సంతోషంగా ఉందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఎన్డీయే కూటమి, తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి అలిపిరి నుంచి కాశీ (వారణాసి) వరకు నిర్వహిస్తున్న ఈ యాత్ర యువతలో దేశభక్తి, సేవా స్ఫూర్తిని చాటిచెబుతోందని ఆయన పేర్కొన్నారు.

శ్రీకాళహస్తిలోని ఏపీ సీడ్స్ కూడలికి చేరుకున్న యాత్ర బృందానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం యాత్రికులను స్వయంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి ఆలయానికి తీసుకెళ్లి స్వామివారు, అమ్మవారి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం యాత్రికులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.యువ సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణంలో భోజన వసతి కల్పించి, దేశ సేవా సంకల్పంతో యాత్రలో పాల్గొంటున్న యువతను ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం యాత్ర విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ వారికి వీడ్కోలు పలికారు.దేశ ప్రగతి, వికాసం, భారతీయ ఐక్యతను చాటిచెప్పేలా యువత చేపట్టిన ఈ మహా యాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని, యాత్రలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆకాంక్షించారు.

# మద్యం దుకాణాల దరఖాస్తుల్లో పారదర్శకత



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 30**

మద్యం దుకాణాల లైసెన్స్ పునరుద్ధరణ, కొత్త దరఖాస్తుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి టి. నాగలక్ష్మి తెలిపారు. 80 శాతం లైసెన్సులు పునరుద్ధరించగా రూ.36.32 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు.నంద్యాల, కర్నూలు పరిధిలో 27 ఖాళీ దుకాణాలకు ఈ నెల 24 నుంచి అక్టోబర్ 1 అర్ధరాత్రి వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అక్టోబర్ 5న ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో డ్రా నిర్వహిస్తామన్నారు. రాజకీయాలు, సిండికేట్ల జోక్యాన్ని సహించబోమని, బెదిరింపులు ఎదురైతే జిల్లా అధికారి ఎస్. రవికుమార్‌ను 8008828467 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఏపీ ఎక్సైజ్ యాప్, ఏఐ ఆధారిత సీసీటీవీలతో నిఘా పెంచుతున్నట్లు నాగలక్ష్మి తెలిపారు.

# పెన్షనర్ల నిరసన-బకాయిలు చెల్లించాలని డిమాండ్



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 30**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరసనకార్యక్రమం నిర్వహించారు. జిల్లాఅధ్యక్షులు కె. రామసుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, పెన్షన్ సవరణ చేపట్టాలని, 50 శాతం కరువు భత్యాన్ని పెన్షన్‌లో విలీనం చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తదితర 12 డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట రామయ్య, డి. గఫారు, వీకే మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బండారుపల్లి ఎలిమెంటరీ స్కూల్‌లో ఎస్ఎంసీ నూతన కమిటీ ఎన్నిక

## చైర్మన్‌గా పి.హరి.. వైస్ చైర్మన్‌గా మాధవి ఏకగ్రీవ ఎంపిక





**ఏర్పేడు, పెన్ పవర్, సెప్టెంబర్ 30:**
గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాలలో నిర్వహించిన పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో నూతన ఎస్ఎంసీ చైర్మన్‌గా పి.హరి, వైస్ చైర్మన్‌గా మాధవి ఎన్నికయ్యారు.
నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు అభినందనలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి, సాలమ్మ, బి.శివ, మాజీ జడ్పీ హైస్కూల్ చైర్మన్ ఎస్.చెంచు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.
అలాగే పాఠశాల యాజమాన్యానికి, ప్రధానోపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి ఎస్ఎంసీ నూతన కమిటీ సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

**పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా పరుకూరు మునిబాబు**
**నూతన కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం**








**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 30:**
పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన పరుకూరు మునిబాబుకు ఘన సన్మానం నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థి, శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ చైర్మన్ పరుకూరు మునిబాబుతో పాటు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బాల గురుమూర్తి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మన్నసముద్రం గంగిరెడ్డిలను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ పానగల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు అందించే విలువైన సూచనలు, సలహాలను పాటించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.నూతన ఎస్ఎంసీ చైర్మన్ పరుకూరు మునిబాబు మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో విద్యనభ్యసించి, అదే పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఎన్నిక కావడం తనకు ఎంతో గర్వకారణమని, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మునిబాబు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ పరుకూరు మునిబాబు, శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మన్నసముద్రం గంగిరెడ్డి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బాల గురుమూర్తి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరెడ్డి, ఉపాధ్యాయులు హసీనా బేగం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్లను సకాలంలో వినియోగదారులకు డెలివరీ చేయాలి





**ఐవిఆర్ఎస్ కాల్స్‌లో నెగెటివ్ ఫీడ్‌బ్యాక్‌కు తావులేకుండా సేవలు అందించాలి**
**జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 30**
జిల్లాలో గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రక్రియ, వినియోగదారులకు అందుతున్న సేవలపై జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సివిల్ సప్లైస్ అధికారి రవిబాబు, గ్యాస్ ఏజెన్సీ, డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
**ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...**
.గ్యాస్ సిలిండర్లను వినియోగదారులకు సకాలంలో, నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని అన్నారు. గ్యాస్ సరఫరా,డెలివరీలోజాప్యంకారణంగావినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా ఏజెన్సీ డీలర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వినియోగదారుల నుంచి నిర్వహించే ఐవిఆర్ఎస్ కాల్స్‌లో ఎటువంటి నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ రాకుండా గ్యాస్ ఏజెన్సీలు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఏజెన్సీ యాజమాన్యాలు పర్యవేక్షణ చేసుకోవాలని అన్నారు. గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసే సిబ్బంది డెలివరీ బాయ్స్ వినియోగదారులతో మర్యాద పూర్వకంగా, బాధ్యతా యుతంగావ్యవహరించాలనిఅన్నారు.వినియోగదారులకుఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించడంతో పాటు, వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

# శ్రీకాళహస్తి క్షేత్ర వైభవానికి అక్షర రూపం

- **'శివానందైక నిలయం శ్రీకాళహస్తి క్షేత్రం' పుస్తక ఆవిష్కరణ**
- **ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక విశిష్టతలను భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యం**





**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 30:**
శ్రీకాళహస్తి క్షేత్ర ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని అక్షర రూపంలో భక్తులకు, ఆధ్యాత్మిక అభిమానులకు పరిచయం చేసే 'శివానందైక నిలయం శ్రీకాళహస్తి క్షేత్రం' పుస్తకాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పరిపాలన భవనంలో ఘనంగా ఆవిష్కరించారు.
ఈ పుస్తకాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కే. సాయి ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి క్షేత్రం కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, శైవ సంప్రదాయం, భక్తి, ఆధ్యాత్మికతకు శాశ్వత ప్రతీకగా నిలుస్తోందన్నారు. క్షేత్ర మహత్యం, ఆలయ విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యతలను అక్షర రూపంలో భవిష్యత్ తరాలకు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.
క్షేత్ర వైభవాన్ని అక్షరాల్లో భద్రపరచడం గొప్ప సేవ పుస్తక రచయిత, బీజేపీ అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జ్ చంద్రప్ప మాట్లాడుతూ..
శ్రీకాళహస్తి క్షేత్ర విశిష్టతను విస్తృతంగా ప్రజలకు పరిచయం చేయాలనే సంకల్పంతో ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు తెలిపారు. క్షేత్ర చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, శైవ సంప్రదాయాలకు సంబంధించిన అంశాలను పాఠకులకు సులభంగా అర్థమయ్యేలా పొందుపరిచినట్లు వివరించారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, దేవస్థానం సభ్యులు గురవశెట్టి, ప్రత్యేక ఆహ్వానితురాలు శైలజ, బీజేపీ నాయకురాలు ఉమా, జనసేన నాయకులు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.
శ్రీకాళహస్తీశ్వర స్వామి అనుగ్రహంతో క్షేత్ర వైభవం మరింతగా విస్తరించాలని, 'శివానందైక నిలయం శ్రీకాళహస్తి క్షేత్రం' పుస్తకం భక్తులు, పరిశోధకులు, ఆధ్యాత్మిక ఆసక్తి ఉన్న వారికి విలువైన సమాచార వనరుగా నిలవాలని పాల్గొన్న ప్రముఖులు ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం





**గ్రీవెన్స్‌లో భారీగా అర్జీలు.. తక్షణ పరిష్కారానికి ఎమ్మెల్యే ఆదేశాలు**

**శ్రీకాళహస్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 30:**
ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు.
శ్రీకాళహస్తిలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'గ్రీవెన్స్' (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకు విన్నవించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ఆయన సానుకూలంగా పరిశీలించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.
తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అందజేసిన ప్రతి అర్జీని పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు తన వంతు పూర్తి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా కల్పించారు.
"ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం నా బాధ్యత. నన్ను నమ్మి ఓట్లేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ సేవ చేసే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.
శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన బాల్యం చల్లపాలెం బి సి కాలనీ

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాహ్ అవగాహన కార్యక్రమం






**శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్, సెప్టెంబర్ 30:**
చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని, తల్లిదండ్రులు సమతుల్య ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పలువురు సూచించారు. శ్రీకాళహస్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చల్లపాలెం బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.
విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ అసోసియేట్ వి. లక్ష్మి నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సూపర్‌వైజర్ హరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్ పి తో పాటు తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తల్లులకు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. సమతుల్య ఆహారం, వివిధ ఫుడ్ గ్రూప్స్, పోషకాహార లోపాల నివారణ తదితర అంశాలపై వివరించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందేలా ప్రతిరోజూ ఆహారంలో వివిధ ఆహార వర్గాలను చేర్చుకోవాలని సూచించారు.
చిన్నారులకు చిన్న వయస్సు నుంచే పౌష్టికాహారపు అలవాట్లు పెంపొందించడం ద్వారా ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. తల్లులు పోషకాహారంపై అవగాహన పెంచుకుని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేయాలని సూచించారు.
కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, తల్లులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# S.I.R. పేరుతో ఓట్ల తొలగింపును అడ్డుకోవాలి

## గూడూరు కాంగ్రెస్ ఇంచార్జి భీమవరపు నరసయ్య




**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్,30:**
కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తిరుపతి కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో కలెక్టర్ వెంకటేశ్వరులకు వినతిపత్రం అందజేసి, అనంతరం తిరుపతి నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగాతిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ప్రజలకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ పార్టీ ప్రజాక్షేత్రంలో పోరాడుతుందని అన్నారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.అలాగే భీమవరపు నరసయ్య మాట్లాడుతూ.. S.I.R. పేరుతో ఓటర్ల జాబితాలో చేపడుతున్న మార్పులు, తొలగింపుల విషయంలో ప్రజల్లో అనేక అనుమానాలు నెలకొన్నాయని అన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని, అర్హులైన ఓటర్ల పేర్లు ఎలాంటి కారణంతోనూ జాబితా నుంచి తొలగించకుండా ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని కోరారు.
S.I.R. ప్రక్రియపై రాజకీయ పార్టీలు, ప్రజల నుంచి వ్యక్తమవుతున్న అభ్యంతరాలను ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోవాలని నరసయ్య డిమాండ్ చేశారు. ఓటర్ల హక్కులను పరిరక్షించే విధంగా ప్రక్రియను నిర్వహించాలని, ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, కార్యదర్శి ఇళయరాజా, జిల్లా పరిపాలన కమిటీ చైర్మన్ రత్నం, జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ నాయకుల ఫయాజ్,గూడూరు పట్టణ అధ్యక్షుడు ఎండి గౌస్ బాషా,గూడూరు పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖలీల్ ,కార్మిక కర్షక జిల్లా ఉపాధ్యక్షులు పాలెపు కృపానందం మాజీ ఎన్ ఎస్ యు ఐ నాయకులు జి అనిల్ కుమార్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల మోకాళ్లపై నిరసన



**నంద్యాల ప్రతినిధి సెప్టెంబర్ 30**
నంద్యాల తహశీల్దార్ కార్యాలయం వద్ద గ్రామ రెవెన్యూ సహాయకుల 15వ రోజు సమ్మె కొనసాగింది. సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం వీఆర్ఏలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ తెలంగాణ తరహాలో పే స్కేలు అమలు చేయాలని, వీఆర్ఏలకు వీఆర్వో పదోన్నతులు కల్పించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. 15 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో అక్టోబర్ 1న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కలెక్టరేట్ వద్ద అన్ని మండలాల వీఆర్ఏలు సహాయ నిరాకరణ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. అక్టోబర్ 2న తిరిగి తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె కొనసాగిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో అధ్యక్షులు ఎర్ర బూరిగలు, మండల అధ్యక్షులు ఆకతర్ భాష, నగేష్, శేఖర్, మౌలాలి, విజయ్, శివలింగం, జయకృష్ణ, చెన్నయ్య, యశ్వంత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హామీతో దీక్ష విరమణ-

## ఎంపీ బైరెడ్డి శబరి హామీతో నూనెపల్లె దీక్షలకు ముగింపు



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 30**
నూనెపల్లె రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు శ్యామకాలువపై ఆర్అండ్‌బీ వంతెన విస్తరణ, ఆసుపత్రిఎన్‌జీవోస్ కాలనీ కూడలిలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు, నూనెపల్లెలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక రిలే నిరాహార దీక్షలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇచ్చిన హామీతో విరమించారు.
మూడో రోజు దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఎంపీ శబరి ప్రజల సమస్యలను విన్నారు. రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, నష్టపరిహారం అంశాలపై అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కలెక్టర్ వద్ద సమావేశం నిర్వహించి సంబంధిత ఫైలును ముఖ్యమంత్రికి పంపిస్తామని, తాను మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తో కలిసి ముఖ్యమంత్రిని కలిసి బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన నిధులు సాధించి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యను పరిష్కరించడం తన బాధ్యత అని ఎంపీ స్పష్టం చేస్తూ దీక్ష విరమించాలని కోరారు. ఆమె హామీపై నమ్మకంతో అభివృద్ధి కమిటీ దీక్షలను విరమిస్తున్నట్లు ప్రకటించింది. అనంతరం ఎంపీ బైరెడ్డి శబరి దీక్ష చేస్తున్న వారికి స్వయంగా నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు.
కార్యక్రమంలో నూనెపల్లె అభివృద్ధి కమిటీ సభ్యులు, పెద్దలు, మేధావులు, వ్యాపారులు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సి ఈ సి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

## ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలి.. తిరుపతి కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ నేతల ఆందోళన






**ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలి.. తిరుపతి కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ నేతల ఆందోళన**

**శ్రీకాళహస్తి ,పెన్ పవర్, సెప్టెంబర్ 30:**
కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ ( సిఈసి) జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు తిరుపతి కలెక్టరేట్ వద్ద కలెక్టర్ వెంకటేశ్వరులకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ప్రజలకు అన్యాయం జరుగుతుందని భావించిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్దంగా ఉండబోదని అన్నారు. జజుజ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేసి, సిఈసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్ఐఆర్ ద్వారా పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించే పరిస్థితి ఏర్పడుతోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. అయితే ఎన్నికల సంఘం అధికారికంగా ఎస్ఐఆర్ ప్రక్రియను కొనసాగిస్తూ, ఓటర్లకు తమ పేర్లను పరిశీలించుకునే అవకాశం కల్పిస్తోంది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, కృష్ణమూర్తి, కార్యదర్శులు ఇళయరాజా, గోపి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్, జిల్లా పరిపాలన కమిటీ చైర్మన్ రత్నం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు హరికృష్ణ, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వినోద్, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, నాగలాపురం మండల అధ్యక్షులు షణ్ముగం, సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శ్వేత, అనిల్ కుమార్, నాగరాజు, మహేష్, అరుణ్, చరణ్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పురస్కరించుకుని బైక్ రైడ్

## గూడూరులో బైక్ రైడర్లకు ఘన స్వాగతం



**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్,30:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలోని 25 లోక్‌సభ నియోజకవర్గాల నుంచి 25 మంది బైక్ రైడర్లు చేపట్టిన ప్రత్యేక బైక్ రైడ్‌ను నిర్వహించారు. తిరుపతి నుంచి వారణాసి వరకు సాగుతున్న ఈ బైక్ రైడ్ గూడూరు మీదుగా వెళ్లింది.గూడూరు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ సూచనల మేరకు గూడూరు నియోజకవర్గ యువత అధ్యక్షులు మువ్వా చరణ్, పార్టీ కార్యాలయ ఇన్‌చార్జి పరిమళ రాజేష్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బైక్ రైడర్లకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బైక్ రైడర్ల ప్రయాణానికి అవసరమైన సామాగ్రిని అందజేశారు. అనంతరం వారి ప్రయాణం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, యువత ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీకి, టెట్‌కు తేడా తెలియని జగన్..

## అవినీతి ఆరోపణలు హాస్యాస్పదం



**మంత్రి నారా లోకేష్, కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**
**శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రూ.13 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులు**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,సెప్టెంబర్ 30:**
డీఎస్సీకి, టెట్‌కు కనీస తేడా తెలియని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డీఎస్సీ నియామక ప్రక్రియపై అవినీతి ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను రాష్ట్ర ప్రజలు స్వయంగా గమనించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిరుద్యోగులు, ఉపాధ్యాయులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితి స్పష్టంగా కనిపించిందన్నారు. మంత్రి నారా లోకేష్, కూటమి ప్రభుత్వంపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ రాజీనామాలు డిమాండ్ చేయడం సరికాదన్నారు. ఇలాంటి నిరాధార ఆరోపణలను పునరావృతం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని బొజ్జల సుధీర్‌రెడ్డి హెచ్చరించారు.

**రూ.13 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి**
'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధికి దాదాపు రూ. 13 కోట్లు మంజూరైనట్లు వివరించారు.
ఇందులో తొట్టంబేడు మండలానికి రూ. 2. 8 కోట్లు, శ్రీకాళహస్తి రూరల్‌కు రూ. 3. 6 కోట్లు, ఏర్పేడు మండలానికి రూ. 3 కోట్లు, రేణిగుంట మండలానికి రూ. 3 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు.

**ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి**
ఏర్పేడు మండలంలోని నాలుగు గ్రామాల్లో స్వయంగా పర్యటించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కొబ్బరికాయలు కొట్టి అభివృద్ధి పనులకు స్వాగతం పలికారన్నారు.
ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ప్రజల ఆశీస్సులతో శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు.

# అంగన్వాడీ సేవలకు ఘన గౌరవం..

## 'అంగన్ కా ఉత్సవ్'లో కార్యకర్తలకు సన్మానం

**చిన్నారుల ఆరోగ్యం, పోషణ, భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలే బలమైన పునాది: కోలా ఆనంద్**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 30:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చేపడుతున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మ గుడి ఫంక్షన్ హాల్‌లో 'అంగన్ కా ఉత్సవ్' కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తల సేవలను గుర్తించి వారికి గౌరవం కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ ఘనంగా సన్మానించారు. వారికి పట్టుచీరలు, పసుపు కుంకుమ, చీరజాకెట్, పూలగాజులు అందజేసి సత్కరించారు. అంగన్వాడీ కార్యకర్తల నిస్వార్థ సేవలను కొనియాడుతూ వారికి అభినందనలు తెలిపారు.

కోలా ఆనంద్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కార్యకర్తల సేవలకు సెల్యూట్ చేస్తున్నామని అన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక అభివృద్ధితో పాటు వారి బంగారు భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు బలమైన పునాదిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిన్నారులు, తల్లుల సంక్షేమం కోసం అంగన్వాడీ కార్యకర్తలు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘ ప్రజాసేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా 'అంగన్ కా ఉత్సవ్' ద్వారా అంగన్వాడీ కార్యకర్తలను గౌరవించడం సంతోషకరమని తెలిపారు. సమాజ నిర్మాణంలో మహిళా శక్తి, అంగన్వాడీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, అసెంబ్లీ కో-కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు రాఘవనాయుడుకుప్పం హరీష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండ్రిగ ఉమా, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞాశ్రీ, ఉపాధ్యక్షురాలు రామ్



ఉమా సింగ్, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జీవీ అమర్నాథ్, కోనేటి అయ్యప్ప, ఐసీడీఎస్ సీడీపీవో శాంతి దుర్గా, సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకన్నలి జడ్పీ ఉన్నత పాఠశాల చైర్మన్‌గా సురకాని ఓంకార్ ఏకగ్రీవ ఎన్నిక

## విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా: ఓంకార్

**తొట్టంబేడు,పెన్ పవర్, సెప్టెంబర్ 30:**



పెద్దకన్నలి జడ్పీ ఉన్నత పాఠశాల పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా చిన్నసింగమల గ్రామానికి చెందిన సురకాని ఓంకార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం పెద్దకన్నలి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో సభ్యుల ఏకాభిప్రాయంతో ఓంకార్‌ను చైర్మన్‌గా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.
అనంతరం నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఓంకార్ పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా టాయిలెట్ల పరిశుభ్రత, పాఠశాల పరిసరాల పారిశుద్ధ్యం, మధ్యాహ్న భోజనం నాణ్యత, ఉపాధ్యాయుల స్పందన తదితర అంశాలపై విద్యార్థుల నుంచి వివరాలు సేకరించారు.
ఈ సందర్భంగా నూతన చైర్మన్ సురకాని ఓంకార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నుకున్న పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడంతో పాటు, మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.
విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల పరిశుభ్రత, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించి పెద్దకన్నలి ఉన్నత పాఠశాలను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఓంకార్ హామీ ఇచ్చారు.

# జంప్ రోప్ పోటీల్లో శ్రీ శాంతినికేతన్ విద్యార్థుల సత్తా

## బంగారు, వెండి పతకాలతో మెరిసిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 30**
శ్రీ శాంతినికేతన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, క్రాంతినగర్, నంద్యాల విద్యార్థులు జంప్ రోప్ క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచి పలు బంగారు, వెండి పతకాలు సాధించారు. ఇటీవల జరిగిన 8వ సబ్-జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జంప్ రోప్ ఛాంపియన్‌షిప్ ఏపీ 2026 పోటీల్లో శ్రీ శాంతినికేతన్ స్టేట్ బోర్డ్ మరియు శ్రీ శాంతినికేతన్ సి.బి.ఎస్. పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని విశేష ప్రతిభను ప్రదర్శించారు.
ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలు నాందేడ్, మహారాష్ట్రలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దీంతో విద్యార్థులు తదుపరి స్థాయిలో తమ ప్రతిభను చాటుకునే అవకాశం దక్కించుకున్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులు
శ్రీ శాంతినికేతన్ స్టేట్ బోర్డ్:
హేమ వరుణ్ 9వ తరగతి: యు -12 సైక్లింగ్ బంగారు పతకం,ఈ. చరణ్ 8వ తరగతి: యు-12 ఎల్.ఆర్.ఎస్ బంగారు పతకం,వెంకట చరణ్ 7వ తరగతి: యు -12 డబుల్ అండర్ వెండి పతకం, అక్ష 9వ తరగతి: యు -12 ఎల్.ఆర్.ఎస్ బంగారు పతకం,సందీప్ 8వ తరగతి: యు-12 ఎల్.ఆర్.ఎస్ బంగారు పతకం,జస్వంత్ 7వ తరగతి: యు-12 ఎల్.ఆర్.ఎస్ బంగారు పతకం,సంతోష్ 7వ తరగతి: యు-12 డబుల్ అండర్ బంగారు పతకం
శ్రీ శాంతినికేతన్ సీబీస్ స్కూల్:
గురు తరుణ్ 9వ తరగతి: యు-12 సైక్లింగ్ బంగారు, వెండి పతకాలు
సంతోష్ 9వ తరగతి: యు-12 సైక్లింగ్ బంగారు పతకం
విష్ణు 9వ తరగతి: యు -12 సైక్లింగ్ మరియు ఎల్. ఆర్.ఎస్ బంగారు, వెండి పతకాలు

విద్యార్థులు సాధించిన ఈ విజయాల పట్ల శ్రీ శాంతినికేతన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో మరింత కష్టపడి జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.
అలాగే విద్యార్థులకు శిక్షణ అందించి, పోటీలకు సిద్ధం చేసిన పి.ఈ.టి.ల సేవలను చైర్మన్ సుధాకర్ అభినందించారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంలో పి.ఈ.టి.లు చేస్తున్న కృషిని ప్రశంసించారు.
విద్యార్థుల ఈ విజయంతో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు తీర్చిదిద్దుతున్న శ్రీ శాంతినికేతన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు ఈ విజయం మరో మైలురాయిగా నిలిచింది.

# వరుణ్ కుమార్ ప్రాణదాత:-బి.ఎం.ఆర్



**నెల్లూరు సెప్టెంబర్ 30 పెన్ పవర్ నెల్లూరు జిల్లా బ్యూరో**
కావలి పట్టణ పాతూరుకు చెందినకుట్టుబోయిన వరుణ్ కుమార్అనారోగ్య కారణంతో చెన్నైలోని సిమ్స్ హాస్పిటల్‌నందువైద్య చికిత్స పొందుతున్నాడు.ఇతనికి శస్త్ర చికిత్సలు అవసరమైన నేపథ్యంలో వారి తండ్రిగారైన కుట్టుబోయిన రఘు రాజ్యసభ సభ్యులు శ్రీ బీదా మస్తాన్ రావు యాదవ్ ని కలవడం జరిగింది. నా కుమారుడిని కాపాడండి అని అడిగిన వెంటనే స్పందించిన బిఎంఆర్ శస్త్ర చికిత్సలకు అవసరమైన ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం కుట్టుబోయిన వరుణ్ కుమార్ క్షేమంగా ఉన్న సమాచారాన్ని బి.ఏం.ఆర్ కి తెలియజేయడానికి నెల్లూరులోని బి ఏం ఆర్ కార్యాలయం వచ్చి నా కుమారుడి ప్రాణాన్ని కాపాడిన మీకు శతకోటి ధన్యవాదాలు తెలియజేశారు. బి.ఎం.ఆర్ కి ఫోటో ఫ్రేమ్ ను అందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# వెయిట్ లిఫ్టింగ్‌లో పాపానాయుడుపేట విద్యార్థుల సత్తా

## రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థినుల ఎంపిక

**ఏర్పేడు ,పెన్ పవర్, సెప్టెంబర్ 30:**
ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఎంపిక పోటీల్లో పాపానాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులుప్రతిభకనబరిచిరాష్ట్రస్థాయిపోటీలకుఎంపికయ్యారు. సెప్టెంబర్ 29న వడమాలపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా నిర్వహించిన అండర్-17, అండర్-19 బాలబాలికలవెయిట్‌లిఫ్టింగ్ఎంపిక పోటీల్లో పాపానాయుడుపేట విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పోటీల్లో 45 కేజీల విభాగంలో 9వ తరగతి విద్యార్థిని టి. యామిని, 53 కేజీల విభాగంలో 9వ తరగతి విద్యార్థిని జి. లతిక, 57 కేజీల విభాగంలో 10వ తరగతి విద్యార్థిని ఎస్. గీతిక ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు అక్టోబర్ 9, 10 తేదీల్లో కాకినాడ ఇండోర్ స్టేడియంలో జరగనున్నాయి. ఈ పోటీల్లో ముగ్గురు విద్యార్థినులు



ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థినుల ప్రతిభ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మారయ్య హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రస్థాయికిఎంపికైన విద్యార్థినులతోపాటువ్యాయామసంచాలకురాలుపుష్పవాణిని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినులుఅభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాపానాయుడుపేట పాఠశాలకు, ఉమ్మడి చిత్తూరు జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కల్కి భగవాన్ ఆధ్యాత్మిక సేవలు మానవాళికి స్ఫూర్తిదాయకం

## ఏకం కల్కి ఆశ్రమంలో పార్థివ దేహానికి నివాళులు అర్పించిన జి.వి. అమర్‌నాథ్, సామంచి శ్రీనివాస్

**వరదయ్యపాలెం, పెన్ పవర్, సెప్టెంబర్ 30:**
భక్తులు దైవ స్వరూపంగా భావించే కల్కి భగవాన్ పార్థివ దేహానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ సామంచి శ్రీనివాస్‌తో కలిసి బీజేపీ ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు జి.వి. అమర్‌నాథ్ నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా వరదయ్యపాలెంలోని ఏకం కల్కి ఆశ్రమాన్ని సందర్శించి, కల్కి భగవాన్ భక్తులకు, సమాజానికి, ప్రజలకు అందించిన విశేష సేవలను స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా జి.వి. అమర్‌నాథ్ మాట్లాడుతూ.. మానవాళిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కల్కి భగవాన్ చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. ఏకం ఆశ్రమం ద్వారా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులకు శాంతి,



ధ్యానం, సన్మార్గం, జీవన విలువలు వంటి అంశాలపై అవగాహన కల్పించారని తెలిపారు.
ఆధ్యాత్మిక రంగానికే పరిమితం కాకుండా సామాజిక శ్రేయస్సు, ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పలు సేవా కార్యక్రమాలు అనేక మంది జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని అన్నారు. కల్కి భగవాన్ చూపిన ఆధ్యాత్మిక మార్గం, సేవా దృక్పథం భక్తుల



హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.
కల్కి భగవాన్ ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన అందించిన ఆధ్యాత్మిక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జి.వి. అమర్‌నాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ మార్పు ధన్యవాదాలు తెలిపిన గోగులపల్లి ప్రజలు






**నెల్లూరు సెప్టెంబర్ 30 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

తూర్పు గోగులపల్లిలో & పడమర గోగులపల్లిలో ఉప్పు రైతుల, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రివర్యులులి శ్రీ లికె, పవన్ కళ్యాణ్ కి రాజ్యసభ సభ్యులు శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్ కి నెల్లూరు బి ఎం ఆర్ కార్యాలయంలో ధన్యవాదాలు తెలియజేసిన గ్రామ ప్రజలు.

ఈ ప్రతిపాదనలో తూర్పు, పశ్చిమ గోగులపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 32 రహదారి పనులు, మొత్తం 18,900 మీటర్ల పొడవున, రూ.349.50 మంజూరు చేశారు. ఇందులో తూర్పు గోగులపల్లి పరిధిలో 24 పనులకు 13,450 మీటర్లు రూ.241.50 లక్షలు, ప పశ్చిమ గూగుల్పల్లి పరిధిలో 8 పనులకు 5.450-, రూ 108 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## అంగన్వాడీ నియామకాల్లో కుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన తప్పనిసరి!






**సెప్టెంబర్ 30 పెన్ పవర్**

నిర్మల్ జిల్లాలో అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ల అమలు, కుల ధ్రువీకరణ పత్రాల ప్రామాణికతపై సమగ్ర పరిశీలన చేపట్టాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ముఖ్యంగా భైంసా, ముధోల్ ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఎస్టీ రిజర్వేషన్ కింద కేటాయించిన పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల కుల ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హులైన గిరిజన మహిళలకే ఉద్యోగావకాశాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్మల్ జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబర్ 15 నుంచి 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. భైంసా ప్రాజెక్టు పరిధిలో 22 పోస్టులు, ముధోల్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీల భర్తీకి ప్రక్రియ చేపట్టారు. స్థానిక మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యం కల్పిస్తూ, రిజర్వేషన్లు, విద్యార్హతలు, ఇతర నిబంధనల ఆధారంగా ఎంపిక చేయాల్సి ఉంది. ఈ క్రమంలో ఎస్టీ రిజర్వేషన్ కింద కేటాయించిన పోస్టులకు సంబంధించి అభ్యర్థుల కుల ధ్రువీకరణ పత్రాలపై స్థానికంగా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముధోల్ ప్రాజెక్టు పరిధిలోని తానూర్ మండలంలో ఎస్టీ మహిళలకు కేటాయించిన రెండు పోస్టులతో పాటు భైంసా ప్రాజెక్టు పరిధిలోని ఎస్టీ రిజర్వేషన్ పోస్టుల భర్తీలోనూ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అభ్యర్థులు సమర్పించిన కుల ధ్రువీకరణ పత్రాలు సంబంధిత అధికారులచే జారీ చేయబడినవేనా? వాటి ఆధారాలు సక్రమంగా ఉన్నాయా? సంబంధిత ప్రాంతానికి చెందిన స్థానిక అభ్యర్థులేనా? అనే అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గతంలో కొన్ని ప్రాంతాల్లో వలస వచ్చిన కుటుంబాలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించి వివాదాలు, ఆరోపణలు వెలుగులోకి వచ్చినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. కుంటాల మండలంలోని కొన్ని తండాలతో పాటు కుబీర్, తానూర్ మండలాల్లోనూ కుల ధ్రువీకరణ పత్రాల జారీ, వాటి ఆధారాలపై గతంలో అనుమానాలు వ్యక్తమైనట్లు పేర్కొంటున్నారు. అయితే, ప్రస్తుతం అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల్లో అక్రమాలు ఉన్నట్లు నిర్ధారణ కాలేదు. ఈ నేపథ్యంలో వ్యక్తిగత ఆరోపణలకు తావులేకుండా అధికారిక రికార్డుల ఆధారంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా కుంటాల మండలం గమ్మాపూర్ తండాకు చెందిన కొందరు మహిళలు తానూర్ మండలం మొగ్లీ గ్రామపంచాయతీలో మసల్గా తండా గ్రామంలోని అంగన్వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సంబంధిత అభ్యర్థుల స్థానికత, కుల ధ్రువీకరణ పత్రాల చెల్లుబాటు, నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ఒక ప్రాంతానికి చెందిన మహిళ మరో ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రం పరిధిలో దరఖాస్తు చేసుకునేందుకు నిబంధనలు అనుమతిస్తున్నాయా? సంబంధిత గ్రామం లేదా ఆవాసానికి చెందిన అభ్యర్థులకే కేటాయించిన పోస్టులకు ఇతర ప్రాంతాల వారు దరఖాస్తు చేస్తే వాటిని ఏ విధంగా పరిశీలిస్తారు? అనే అంశాలపై అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో గతంలో ఎక్కడైనా అక్రమాలు జరిగి ఉంటే వాటిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రెవెన్యూ శాఖలో కొందరు మధ్యవర్తుల ప్రమేయంతో ధ్రువీకరణ పత్రాలు జారీ అయినట్లు గతంలో ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, ప్రస్తుత నియామకాల సందర్భంగా అలాంటి సమస్యలకు తావులేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అభ్యర్థులు సమర్పించిన సర్టిఫికెట్లను సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల రికార్డులతో సరిపోల్చడంతో పాటు అవసరమైన చోట కులం, స్థానికతకు సంబంధించిన ఆధారాలను పరిశీలించాలని సూచిస్తున్నారు. మరోవైపు, రిజర్వేషన్ కేటగిరీల వారీగా ఖాళీల వివరాలపైనా స్పష్టత అవసరమని స్థానికులు పేర్కొంటున్నారు. భైంసా ప్రాజెక్టులో ఎస్టీ, ఎస్సీ, ఓసీ, దివ్యాంగులు, మాజీ సైనికుల కేటగిరీలకు కేటాయించిన పోస్టుల వివరాలను వెల్లడించాలని కోరుతున్నారు. ముధోల్ ప్రాజెక్టులోనూ ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ, ఈడబ్ల్యూఎస్, మాజీ సైనికుల కేటగిరీల వారీగా పోస్టుల సంఖ్యను అధికారికంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న మొత్తం ఖాళీల సంఖ్యకు, కేటగిరీల వారీగా చూపిన పోస్టుల సంఖ్యకు మధ్య ఉన్న వ్యత్యాసాలపై కూడా అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. రిజర్వేషన్ కేటగిరీకి చెందిన అర్హులైన అభ్యర్థులు అందుబాటులో లేని పక్షంలో ఆ పోస్టులను భర్తీ చేసేందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలు ఏమిటి? అటువంటి సందర్భాల్లో పోస్టులను ఇతర కేటగిరీలకు మార్చేందుకు నిబంధనలు అనుమతిస్తున్నాయా? లేక తదుపరి నియామక ప్రక్రియ వరకు ఖాళీగా ఉంచుతారా? అనే విషయాలను కూడా స్పష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నియామక నిబంధనలకు అనుగుణంగానే ఈ ప్రక్రియ సాగాలని, రిజర్వేషన్ల ఉద్దేశం దెబ్బతినకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సంబంధిత మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, కుల ధ్రువీకరణ పత్రాల ప్రామాణికత, అభ్యర్థుల స్థానికత, రిజర్వేషన్ అర్హతలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించి, అన్ని అర్హతలు కలిగిన మహిళలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆర్మీ హవల్దార్ కు జిల్లా కలెక్టర్ ఘన నివాళులు



**సెప్టెంబర్ 30 పెన్ పవర్**

బేస్తవారిపేట మండలం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన కువ్వారపు కిషన్ ఆర్మీలో హవల్దార్ గా విధులు నిర్వహిస్తూ అస్సాం రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈ నెల 27 వ తేదిన మరణించారు. ఈ నేపథ్యంలో స్వగ్రామం లో కిషన్ పార్థివ దేహానికి బుధవారం ప్రభుత్వ లాంఛనాల ప్రకారం అంతక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత , జిల్లా ఎస్పీ ఫంకజ్ కుమార్ మీనా, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, ఆర్మీ, పోలీస్ అధికారులు అంతక్రియల్లో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా న్యాయం చేస్తామని వారికి భరోసా నిచ్చారు.

# ఏపీ గ్రంథాలయం యాప్‌పై సమీక్ష

**- ప్రతి గ్రంథాలయంలో డిజిటల్ సేవలు విస్తరించాలి: చైర్మన్ డాక్టర్ రెడ్డివారి గురువారెడ్డి**




**ఏర్పేడు,పెన్ పవర్ ,సెప్టెంబర్ 30:**

గ్రంథాలయాలను ఆధునిక సాంకేతికతకు అనుసంధానం చేస్తూ పాఠకులకు డిజిటల్ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 'ఏపీ గ్రంథాలయం' యాప్ పనితీరుపై చిత్తూరు కేంద్ర గ్రంథాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డివారి గురువారెడ్డి అధ్యక్షతన, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఆర్.వి.ఆర్.ఎస్.ఎస్. శర్మ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ శాఖా గ్రంథాలయాల్లో 'ఏపీ గ్రంథాలయం' యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు.

ప్రతి గ్రంథాలయ అధికారి యాప్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ, గ్రంథాలయాల్లోని పుస్తకాల వివరాలను యాప్‌లో వేగంగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. గ్రంథాలయాలకు వచ్చే పాఠకులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించి, వారు యాప్‌లో లాగిన్ అయ్యేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.

డిజిటల్ గ్రంథాలయ సేవలను పాఠకులకు చేరువ చేయడమే లక్ష్యం అని చైర్మన్ పేర్కొంటూ, ప్రతి గ్రంథాలయంలో యాప్ వినియోగం ఏ స్థాయిలో ఉందో, ఎంతమేర పుస్తకాలు అప్‌లోడ్ చేశారో సమీక్షించారు. పాఠకులను యాప్ వినియోగం వైపు మరింతగా చైతన్యపరిచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమీక్ష సందర్భంగా గ్రంథాలయాధికారులు యాప్ వినియోగంలో ఎదురవుతున్న పలు సాంకేతిక సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా, జిల్లా టెక్నికల్ రిసోర్స్ పర్సన్ బిలాల్ సంబంధిత సాంకేతిక అంశాలను అధికారులకు వివరించి, సమస్యల పరిష్కారానికి సూచనలు అందించారు.

ఈ సమావేశంలో గ్రంథాలయాల డిజిటలైజేషన్, పుస్తకాల డిజిటల్ నమోదు, పాఠకుల లాగిన్‌ను పెంచడం, ఏపీ గ్రంథాలయం యాప్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయడం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డివారి గురువారెడ్డి, కార్యదర్శి ఆర్.వి.ఆర్.ఎస్.ఎస్. శర్మ, స్థానిక గ్రంథాలయ అధికారి లావణ్యతో పాటు చిత్తూరు పరిధిలోని పలువురు గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంపీ వేమిరెడ్డి . టీఆర్ఆర్ కళాశాలకు 40 ఫ్యాన్లు

**- యువత భవితకు భరోసా' కార్యక్రమంలో ఇచ్చిన హామీని రెండు రోజుల్లో నెరవేర్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**
**- వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా టీఆర్ఆర్ కళాశాల హాస్టల్‌కు 40 సీలింగ్ ఫ్యాన్ల అందజేత**
**- విద్యార్థుల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించడంపై ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు, కళాశాల యాజమాన్యం**





**నెల్లూరు సెప్టెంబర్ 30 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

కందుకూరు పట్టణంలోని టీఆర్ఆర్ డిగ్రీ కళాశాల వసతి గృహంలో విద్యార్థులు ఫ్యాన్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంటనే స్పందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. 'యువత భవితకు భరోసా' కార్యక్రమంలో విద్యార్థిని తన సమస్యను ఎంపీ గారి దృష్టికి తీసుకురాగా, 40 ఫ్యాన్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బుధవారం తన సొంత వీపీఆర్ ఫౌండేషన్ తరఫున 40 సీలింగ్ ఫ్యాన్లను కళాశాలకు పంపించారు. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి వెంటనే స్పందించి సహాయం అందించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి విద్యార్థులు, కళాశాల యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**విద్యార్థుల సమస్యలకు వెంటనే స్పందించిన ఎంపీ**

సెప్టెంబరు 28న సోమవారం కందుకూరు పట్టణంలోని టీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 'యువత భవితకు భరోసా' కార్యక్రమాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు, సందేహాలను తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్య, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడులు తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ క్రమంలో కళాశాల వసతి గృహంలో ఫ్యాన్లు లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందిని ఒక విద్యార్థిని ఎంపీ దృష్టికి తీసుకొచ్చింది. విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడంలో భాగంగా వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా కళాశాలకు 40 ఫ్యాన్లు అందించారు.

# నెల్లూరు కార్పొరేషన్‌లో ఎక్కడిక్కడ దోపిడి

**- ఇంకా రూ.66 కోట్ల పన్నులు రూ.154 కోట్లకు పెంచారు**
**- కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఫైర్**
**- నెల్లూరులోని వైయస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి.**
**- చెత్త సేకరణలో 'క్లాప్' ఆటోలు ఏకపక్షంగా తొలగింపు**
**- మంత్రి అనుచరుల ట్రాక్టర్లతో చెత్త సేకరణ, తరలింపు**
**- అందులో ఏకంగా రూ.20 కోట్ల అవినీతి**
**- స్వీపింగ్ మిషన్లు, కాంపాక్టర్లతో నిధుల లూటీ**
**- ప్రెస్‌మీట్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డి ధ్వజం**







**నెల్లూరు సెప్టెంబర్ 30 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కనుసన్నల్లోనే బడ్జెట్ అంచనాలను అడ్డగోలుగా పెంచేసి, ప్రజల మెడపై కత్తిపెట్టి ముక్కుపిండి పన్నులు వసూలు చేస్తూ చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో దోపిడీకి పాల్పడుతున్నారని వైయస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఫైర్ అయ్యారు. టెండర్లు పిలవాల్సిన అవసరం లేకుండా పనులను రూ.4.90 లక్షల బాటా రేట్లుగా విభజించి సొంత మనుషులకు కట్టబెడుతున్నారని, చెట్లు, చెత్త, వాహనాల నిర్వహణ, కాంపాక్టర్లు, బస్సుల పేర్లతో రోజుకో కుంభకోణానికి తెర లేపారని వారు ధ్వజమెత్తారు. ఈ మేరకు నెల్లూరు కార్పొరేషన్ బడ్జెట్ పుస్తకాలు, టెండర్ ప్రతులు, ఎజెండా కాపీలను ఆధారాలతో సహా చూపిన వారు, అన్ని ఆధారాలతో నిలదీస్తున్నా సమాధానం చెప్పకుండా మంత్రి నారాయణ పారిపోతున్నారని ఆక్షేపించారు. నెల్లూరులోని వైయస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఇంకా ఏం మాట్లాడారంటే నారాయణ హయాం అంతా అవినీతిమయం దోపిడికి అడ్డాగా మారిన నెల్లూరు కార్పొరేషన్. ఒక్కసారిగా పన్నుల పెంపుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. :పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి. ఎమ్మెల్సీ. 2019 నుంచి మున్సిపల్ బడ్జెట్ రికార్డులను పరిశీలిస్తే వాస్తవాలు కళ్లకు కడతాయి. వైఎస్సార్‌సీపీ హయాంలో రూ.44 కోట్ల నుంచి రూ.66 కోట్ల వరకు ఉన్న వార్షిక పన్నుల వసూళ్లను, కూటమి ప్రభుత్వం రాగానే నారాయణ ఆధ్వర్యంలో గతేడాది రూ.111 కోట్లు వసూలు చేసి, ఈ ఏడాది ఏకంగా రూ.154 కోట్లకు టార్గెట్ పెంచారు. పన్నులు కట్టలేదని సామాన్యులను, రేకుల ఇళ్లలో ఉండే నిరుపేదలను లోక్ అదాలత్‌లకు, కోర్టులకు పిలిపించి వేధిస్తున్నారు. కార్పొరేట్ కాలేజీల్లో ఫీజులు వసూలు చేసినట్లుగా ఇళ్లపై పడి సీజ్ చేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. మంచి నీటి పన్నును రూ.7 కోట్ల నుంచి ఏకంగా రూ.30 కోట్లకు పెంచేశారు.

'క్లాప్' ఆటోలు నిలిపేసి అనుచరుల ట్రాక్టర్లతో రూ.20 కోట్ల దోపిడీ: గత ప్రభుత్వంలో జగన్‌గారి హయాంలో 'క్లాప్' ఆటోల ద్వారా నేరుగా ఇళ్ల వద్దకే వెళ్లి క్లోజ్డ్ వాహనాల్లో చెత్త సేకరించే పద్ధతి తెచ్చాం. అప్పట్లో 95 ఆటోలకు నెలకు రూ.58.90 లక్షలు, ఏడాదికి రూ.7.06 కోట్లు మాత్రమే ఖర్చయ్యేది. కానీ ఈ ప్రభుత్వం రాగానే క్లాప్ వాహనాలకు అద్దె చెల్లించకుండా కుట్రపూరితంగా నిలిపివేసి, మంత్రి పి.నారాయణ అనుచరుడైన పృథ్వీరాజ్ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన 126 ట్రాక్టర్లను తెరపైకి తెచ్చారు. ఒక్కో ట్రాక్టర్‌కు నెలకు రూ.1,32,750 చెల్లిస్తూ, నెలకు రూ.1.67 కోట్లు, ఏడాదికి ఏకంగా రూ.20.07 కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారు. కేంద్ర నిబంధనలకు విరుద్ధంగా ఓపెన్ ట్రాక్టర్లలో చెత్తను తరలిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. స్వీపింగ్ మిషన్లు, కాంపాక్టర్ల పేరిట కోట్ల రూపాయల లూటీ నెల్లూరు నగరంలో 19 స్వీపింగ్ మిషన్ల నిర్వహణ కోసం నిబంధనలు మార్చి, టీపీఎస్ సంస్థకు ఏకంగా రూ.26.74 కోట్లకు అగ్రిమెంట్లు ఇచ్చారు. నెల్లూరు వంటి నగరానికి నాలుగైదు మిషన్లు సరిపోతాయి. ఆ రూ.26 కోట్లతో వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించవచ్చు. ఇక డంపింగ్ యార్డుకు చెత్త తరలించేందుకు 3 కాంపాక్టర్లు సరిపోతుంటే, 6 కాంపాక్టర్ల నిర్వహణ కోసం ఎస్సీ గ్రీన్ వర్క్స్ సంస్థకు రూ.11.90 కోట్లు కట్టబెట్టారు. అజెండాలో ఏకంగా 24 కాంపాక్టర్లు కొన్నట్లు చూపి నిధులను కాజేస్తున్నారు. అన్ని చోట్లా అదుపులేని దందా: విద్యార్థుల రవాణా పేరుతో 13 బస్సులను నెలకు ఒక్కో బస్సుకు రూ.1.40 లక్షల చొప్పున సులక్ష కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేయాలని చూసారు . స్మార్ట్ సిటీ వెండింగ్ జోన్ ప్రాజెక్టు కింద జనరల్ ఫండ్స్ నుంచి రూ.4 కోట్లతో బడ్డీ కొట్లు తయారు చేయించి తమ అనుయాయులకే అప్పగించారు. విద్యా వాలంటీర్లకు నెలకు రూ.10 వేలు కూడా సరిగ్గా ఇవ్వలేని వీరు, నిర్వహణ, పెయింటింగ్స్ పేరుతో రూ.4.80 లక్షల చొప్పున కోట్లాది రూపాయల నిధులు డ్రా చేస్తున్నారు. నెల్లూరు జిల్లాకు మంత్రి పి.నారాయణ ఇప్పటి వరకు ఒక్క శాశ్వత అభివృద్ధి పని చేయలేదు. దమ్ముంటే దీనిపై ఆయన చర్చకు రావాలి.

# ఈసీ వివాదంలో టీడీపీ స్టాండ్ ఇదే.. మంత్రి లోకేశ్ కీలక వ్యాఖ్యలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఎన్నికల కమిషన్ వివాదంపై టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి లోకేశ్ తొలిసారి స్పందించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ విషయంపై జాతీయ స్థాయిలో ఆందోళనలు చేయగా, ఎన్డీఏ మిత్రపక్షాలు కూడా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా వ్యాఖ్యలు చేశాయని అంటున్నారు. ఈ విషయంలో ఈసీ నిజాయితీని నిరూపించుకోవాలని టీడీపీ నేత శ్రీకృష్ణదేవరాయలు చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఒక జాతీయ మీడియా చానల్ నిర్వహించిన కాంక్లేవ్ లో పాల్గొన్న మంత్రి లోకేశ్ ఈ వివాదంపై ఎదురైన ప్రశ్నకు ఆసక్తికరంగా సమాధానమిచ్చారని అంటున్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారని, కమిషన్‌లోని ఇతర సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నతంగా ఉండాల్సిన స్వయంప్రతిపత్త సంస్థలోనూ పారదర్శకత కొరవడిందంటూ జాతీయ స్థాయిలో ప్రతిపక్ష పార్టీలు పెద్దఎత్తున దుమారం రేపుతున్నాయి. ఈ తరుణంలో ఎన్డీయే కూటమిలోని టీడీపీ, ఎల్జేపీ వంటి మిత్రపక్షాలు ఈ వివాదాన్ని ఎలా చూస్తున్నాయనే దానిపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

**విమర్శలను తోసిపుచ్చిన లోకేశ్**

ఈ వివాదంపై జాతీయ మీడియా వేదికగా స్పందించిన నారా లోకేశ్.. ప్రతిపక్షాల వాదనలను గట్టిగా తిప్పకొట్టారు. ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రతిసారీ నిందలను ఈసీపై, వ్యవస్థలపై నెట్టడం ప్రతిపక్షాలకు ఒక అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. ఈవీఎంల ట్యాంపరింగ్ లేదా ఈసీ పక్షపాత వైఖరిపై వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ... ఒకవేళ ఈవీఎంలు అధికార పక్షానికి అనుకూలంగా పనిచేస్తే, కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచింది? అని లోకేశ్ సూటిగా ప్రశ్నించారు. దీనివల్ల ఈసీ తీరుపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో హేతుబద్ధత లేదని ఆయన స్పష్టం చేశారు.

**నిబంధనలపై స్పష్టత, వ్యవస్థలపై గౌరవం**

గతంలో టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఎన్నికల ప్రక్రియ మరియు 'ఎస్ఐఆర్' (ూ×=) విధానంపై కొన్ని సందేహాలు తలెత్తిన విషయాన్ని లోకేశ్ గుర్తుచేశారు. అయితే, ఆ సందర్భంలో తాము కేవలం ఆరోపణలు చేయకుండా, నేరుగా ఎన్నికల కమిషన్‌ను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నామని తెలిపారు. ఒక రాజకీయ పార్టీగా వ్యవస్థలను అకారణంగా విమర్శించడం కంటే, అనుమానాలు ఉన్నప్పుడు అధికారులను కలిసి వాస్తవాలు తెలుసుకోవడం బాధ్యత అని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల సవరణ వంటి అంశాలపై పట్టుదలగా పనిచేయడమే అసలైన రాజకీయ పద్ధతి అని టీడీపీ నిరూపించిందని ఆయన పరోక్షంగా పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ నిర్ణయాలు, కమిషన్‌లోని అంతర్గత భిన్నాభిప్రాయాలపై జాతీయ రాజకీయాలు వేడెక్కిన వేళ ఎన్డీయే కూటమి తరఫున నారా లోకేశ్ వ్యక్తం చేసిన అభిప్రాయాలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయ విమర్శలను తిప్పకొడుతూ, ఎన్నికల సంఘంపై నమ్మకం ఉంచాలని ఇతర మిత్రపక్షాలకు లోకేశ్ ఇచ్చిన స్పష్టమైన సందేశం ఇచ్చారని అంటున్నారు. అంతేకాకుండా లోకేశ్ వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో ఎన్డీయే మిత్రపక్షాల దృఢమైన వైఖరికి అద్దం పడుతున్నాయని అంటున్నారు.

# ఏబీవీ దెబ్బకు దిగి వచ్చిన ప్రభుత్వం.. రిటైర్డ్ ఐపీఎస్ తొలి విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** రిటైర్డ్ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు (ఏబీవీ) విమర్శలతో ప్రభుత్వం దిగి వచ్చింది. తప్పు ఎత్తి చూపితే సవరించుకుంటామని సంకేతాలిచ్చిందని అంటున్నారు. ప్రభుత్వ ప్రకటనలు, ఇతర కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించడం లేదని ఇటీవల ఏబీవీ చేసిన విమర్శలు తీవ్ర చర్చనీయాంశం అయ్యాయి. అయితే ఈ విషయమై నేరుగా స్పందించని ప్రభుత్వం తాజాగా చేపట్టిన కార్యక్రమంలో ఆ పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంది. దీంతో ఏబీవీ విమర్శలు పనిచేశాయని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

పేదలకు పట్టాభిషేకం పేరుతో విశాఖ, విజయవాడ తదితర ప్రధాన పట్టణాల్లో ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి శాశ్వత హక్కులు కల్పించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది. ముందుగా విశాఖలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆ సమయంలో పత్రికలకు జారీ చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ తోపాటు మంత్రి లోకేశ్ ఫొటోలను వేశారు. దీనిపై సోషల్ మీడియా వేదికగా ఏబీవీ ప్రశ్నలు సంధించారు. ప్రోటోకాల్ పాటించాల్సిన ప్రభుత్వం మంత్రులను కూడా పక్కన పెడుతున్నట్లు సంకేతాలిస్తోందని విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా ప్రభుత్వ అధినేతగా ముఖ్యమంత్రి ఫొటో వేయవచ్చని, కానీ పవన్, లోకేశ్ ఫొటోలు ఏ విధంగా వేస్తారని నిలదీశారు. ప్రభుత్వాన్ని మీ ముగ్గురే నడిపేయొచ్చు కదా, మిగతా మంత్రులు ఎందుకు అంటూ ప్రశ్నలు సంధించారు.దీంతో ప్రభుత్వం ఆలోచనలో పడినట్లుగా చెబుతున్నారు. ఈ విషయంలో ఏబీవీ లేవనెత్తిన అభ్యంతరం సహేతుకమైనదని భావించిందని అంటున్నారు. ఫలితంగా విజయవాడలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి సంబంధించి పత్రికలకు జారీ చేసిన ప్రకటనల్లో తొలిసారిగా రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఫొటో వేశారని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేశ్ ఫొటోలతో మాత్రమే ప్రకటనలు ఇస్తున్నారని అంటున్నారు. కానీ ఏబీవీ విమర్శలతో ఇప్పుడు సంబంధిత మంత్రుల ఫొటో కూడా ప్రకటనల్లో ముద్రించాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. దీంతో ఏబీవీ ప్రభుత్వంపై విజయం సాధించారని పరిశీలకులు చమత్కరిస్తున్నారు.

ఇక రాజకీయాలపై ఆసక్తితో కొత్త పార్టీని ప్రారంభిస్తానని గతంలో ప్రకటించిన రిటైర్డ్ పోలీసు అధికారి ఏబీవీ గత కొంతకాలంగా రాష్ట్రంలోని పలు సామాజిక సమస్యలపై పోరాడుతున్నారు. ప్రధానంగా 22ఏ భూ సమస్యలతోపాటు ప్రభుత్వ కాంట్రాక్టులు, ప్రజాధనం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉన్న పలు ప్రాజెక్టులపై నిపుణులతో కలిసి గళం విప్పుతున్నారు. సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై పోరాడుతున్నారని అంటున్నారు. దీంతో ప్రభుత్వం కూడా ఏబీవీ చేసే విమర్శలపై ఓ కన్నేసినట్లు చెబుతున్నారు. నిజానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా గతంలో వ్యవహరించిన ఏబీవీ.. ఇప్పుడు ఎదురుతిరగటమే కాకుండా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా చేస్తున్న విమర్శలు తీవ్ర చర్చనీయాంశం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన చేస్తున్న విమర్శల్లో సహేతుకమైన అంశాలు ఉంటే ప్రభుత్వం సరిదిద్దుకోవడం ద్వారా ఆయనతో సామరస్యంగా ఉండేందుకు ప్రాధాన్యమిస్తోందని అంటున్నారు.

# SR01 లోకల్ బాడీ ఎన్నికలు యధాతథం

**విజయవాడ, సెప్టెంబర్ 30 పెన్ పవర్:**

స్థానిక ఎన్నికలపై ఎన్నికల సంఘం ఒక క్లారిటీ ఇచ్చింది. ఎన్నికలు ఇంకో రెండు నెలలు ఆలస్యం అవుతాయనే వార్తలను ఖండించింది. పుకార్లను నమ్మొద్దని ప్రజలను కోరింది. స్థానిక ఎన్నికలకు సంబంధించి ఏ సమాచారమైన మీడియా సమావేశం ద్వారా వెల్లడిస్తామని పేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న సమాచారాన్ని నమ్మే ముందు.. సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్న వివరాలతో ధ్రువీకరించుకోవాలని సూచించింది. అలాగే స్థానిక ఎన్నికలపై పుకార్లు సృష్టించినా, ఫార్వార్డ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ఏపీ స్థానిక ఎన్నికలపై ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ మరో రెండు నెలలు ఆలస్యం అవుతుందనే వార్తలను ఖండించింది. ఈ పుకార్లలో ఎలాంటి వాస్తవం లేదని రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్నికల ఆలస్యంపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని కొట్టిపారేసింది. ఇందులో ఏ మాత్రం నిజం లేదని తేల్చి చెప్పింది. ఈ ఫేక్ వార్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని తెలిపింది. ఓటర్ల జాబితాలు, రిజర్వేషన్ల కోర్టు కేసులపై క్లారిటీ వచ్చాకే ప్రక్రియ ప్రారంభమవుతుందనే ప్రచారంలో నిజం లేదని ఏపీ ఎస్ఈసీ వెల్లడించింది. స్థానిక ఎన్నికలపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, ఇలాంటి కల్పిత సమాచారాన్ని ఇతరులకు పంపించ వద్దని ఎన్నికల సంఘం కోరింది.ఏపీ స్థానిక ఎన్నికల సమాచారాన్ని మీడియా సమావేశాల ద్వారా వెల్లడిస్తామని ఎన్నికల సంఘం స్పష్టంగా చెప్పింది. ఎన్నికల కమిషన్ పేరుతో కల్పిత, తప్పుదారి పట్టించే లేదా అనధికారిక సమాచారాన్ని పుట్టించినా, ఫార్వార్డ్ చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించింది. సోషల్ మీడియా, వాట్సాప్‌ల ద్వారా వచ్చే మెసెజ్‌లను నమ్మే ముందు ఎస్ఈసీ అధికారిక వెబ్‌సైట్, అధికారిక ప్రకటనల ద్వారా సమాచారాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించింది.ఏపీలో మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా ప్రజా పరిషత్‌ల ఐదేళ్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలుస్తుంది. అయితే ఎన్నికల తేదీ, పూర్తి షెడ్యూల్ ఇంకా అధికారికంగా వెలువడ లేదు. కానీ ఇప్పటికే పట్టణాలు, పల్లెల్లో ఈ ఎన్నికల హడావిడి కనిపిస్తుంది. రాజకీయ పార్టీలు కూడా స్థానిక ఎన్నికల కోసం సన్నాహాలు చేసుకుంటున్నాయి. కాగా గత 2021 మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ గెలుపొందింది. కార్పొరేషన్ వార్డుల లెక్కలోనూ ఆ పార్టీ ఆధిపత్యం సాధించింది. మరి 2026 స్థానిక ఎన్నికల్లో ఎవరిదీ పై చేయిగా ఉండబోతుందనే అంశం ఆసక్తికరంగా మారింది.

## పల్లె పండుగ 3.0

**నెల్లూరు, సెప్టెంబర్ 30 పెన్ పవర్: :** వైసీపీ ఐదేళ్ల హయాంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమై, కనీస రహదారుల నిర్వహణ లేక రాష్ట్రంలోని పల్లెలు తీవ్ర అంధకారంలోకి వెళ్లిన సమయంలో పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. నిధుల కేటాయింపులు, పారదర్శక పాలన , స్వర్ణ పంచాయతీ పోర్టల్ వంటి విప్లవాత్మక సంస్కరణలతో ఆగిపోయిన నిధులను పంచాయతీలకు మళ్లించి వ్యవస్థకు కొత్త ఊపిరి పోశారు. ఆయన పట్టుదలతో శాఖలో పనులు వేగవంతమై, గతంలో ఎన్నడూ లేని విధంగా 13,218 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సృష్టించడం పవన్ కళ్యాణ్ నాయకత్వ పటిమకు నిదర్శనంగా నిలిచింది.పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన అపూర్వమైన చర్యలతో రాష్ట్రవ్యాప్తంగా గుంతలమయమైన రహదారులకు మహర్దశ పడుతోంది. ఉపాధి హామీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, గత పల్లె పండుగ 1.0, 2.0 విడతల్లో వేలాది కిలోమీటర్ల సీసీ, బీటీ రోడ్లను, మినీ గోకులాలు , ఇతర మౌలిక వసతులను రికార్డు సమయంలో పూర్తి చేసి పవన్ కళ్యాణ్ తమ శాఖ సామర్థ్యాన్ని నిరూపించారు. గ్రామీణ ప్రాంత ప్రజల రవాణా కష్టాలను తీర్చడమే ధ్యేయంగా, ప్రాధాన్యత క్రమంలో అన్ని ప్రధాన రహదారులను సురక్షితంగా మార్చేందుకు ఆయన ప్రణాళికాబద్ధంగా అడుగులు వేశారు.ఈ దిశగా పంచాయతీరాజ్ శాఖను మరింత పరుగులు పెట్టిస్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో ప్రతిష్టాత్మక పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రూ. 11,085 కోట్ల భారీ నిధులతో గ్రామీణ రూపురేఖలను మార్చేలా డిజైన్ చేసిన ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాల విప్లవానికి తెరలేపారు. గ్రామీణ పేదరికం నిర్మూలనతో పాటు మౌలిక వసతుల కల్పనలో పంచాయతీరాజ్ శాఖ శరవేగంగా నిర్ణయాలు తీసుకోవడం పవన్ విజన్‌కు అద్దం పడుతోంది.ఈ పల్లె పండుగ 3.0 ద్వారా పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ శాఖ ఏకంగా 15,500 కిలోమీటర్ల మేర రవాణా సౌకర్యాలను విస్తరించనుంది. ఇందులో రూ. 7,550 కోట్లతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల పనులు, రూ. 2,700 కోట్లతో 6,000 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నారు. వీటితో పాటు పాడి రైతుల కోసం రూ. 300 కోట్లతో 22,000 మినీ గోకులాలు, రూ. 225 కోట్లతో ఉద్యాన పంటల పెంపకం, రూ. 110 కోట్లతో మ్యాజిక్ డ్రెయిన్లు , రూ. 200 కోట్లతో పంచాయతీ భవనాలు, బస్ షెల్టర్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ, నిరంతర పర్యవేక్షణతో పంచాయతీరాజ్ శాఖ నేడు దేశంలోనే నంబర్ వన్ స్థానానికి దిశగా అడుగులు వేస్తోంది.

## ఓవర్‌డ్రాఫ్ట్ సంక్షోభం నుంచి స్వయం సమృద్ధి దిశగా ఏపీ !

**విజయవాడ,సెప్టెంబర్ 30 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ గత రెండేళ్లలో విప్లవాత్మకమైన మార్పును సాధించింది. నిత్యం ఓవర్‌డ్రాఫ్ట్‌పై ఆధారపడే దయనీయ పరిస్థితి నుంచి సొంత కాళ్లపై నిలబడే స్వయం సమృద్ధి స్థాయికి రాష్ట్ర ఆర్థిక శాఖ చేరుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ, నిధుల వినియోగంలో పాటిస్తున్న విచక్షణ రాష్ట్ర ఆర్థిక మూలాలను పటిష్టం చేశాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి నెలా ఖజానా నిర్వహణకు, ఉద్యోగుల జీతభత్యాల కోసం ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకోవడం సర్వసాధారణంగా మారగా.. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందనడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారిక నివేదికలే అద్దం పడుతున్నాయి.ఆర్బీఐ విడుదల చేసిన ఫైనాన్షియల్ అకామడేషన్ అవైల్డ్ బై స్టేట్ గవర్నమెంట్స్ గణాంకాల ప్రకారం.. 2026 ప్రారంభ నెలల్లో ఏపీ ఆర్థిక క్రమశిక్షణ ఎంత వేగంగా పుంజుకుందో స్పష్టంగా తెలుస్తోంది. 2026 ఏప్రిల్ నెలలో రాష్ట్రం ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయాన్ని కేవలం ఒక్క రోజు మాత్రమే వినియోగించుకోగా , ఆ తర్వాతి నెల అయిన మే-2026 నాటికి ఓవర్‌డ్రాఫ్ట్ రోజుల సంఖ్య జీరోకు పడిపోయింది. అంటే మే నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఓడీ తీసుకోకుండా తన అవసరాలను స్వయంగా తీర్చుకోగలిగింది. దేశంలో పలు ఇతర రాష్ట్రాలు ఇప్పటికీ భారీగా ఓడీ, వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులపై ఆధారపడుతుండగా.. ఆంధ్రప్రదేశ్ మాత్రం నెల రోజుల్లోనే ఓడీ రహిత రాష్ట్రంగా నిలవడం విశేషం.కేవలం ఓవర్‌డ్రాఫ్ట్ మాత్రమే కాకుండా, తాత్కాలిక నగదు కొరతను అధిగమించేందుకు తీసుకునే వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సెస్ వినియోగం కూడా గణనీయంగా తగ్గిపోయింది. 2026 ఏప్రిల్ నెలలో 8 రోజుల పాటు సగటున రూ.1,996 కోట్ల చొప్పున డబ్ల్యూఎంఏ తీసుకోగా.. మే నెల నాటికి అది సగానికి సగం తగ్గి కేవలం 4 రోజులకు, సగటున రూ.466.25 కోట్లకు పరిమితమైంది. అలాగే ప్రభుత్వం తన వద్ద ఉన్న సెక్యూరిటీలను హామీగా ఉంచి తీసుకునే స్పెషల్ డ్రాయింగ్ ఫెసిలిటీ కూడా ఏప్రిల్‌లో 25 రోజుల పాటు సగటున రూ. ?7,181 కోట్లు ఉండగా, మే నాటికి 21 రోజులకు, సగటు మొత్తం రూ.6,225.92 కోట్లకు తగ్గింది. ఆర్బీఐ సదుపాయాలపై ప్రభుత్వం క్రమంగా ఆధారాన్ని తగ్గించుకుంటూ వస్తోందనడానికి ఈ సంఖ్యలే నిదర్శనం.గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా చేసిన అప్పులు, అడ్డగోలు నిధుల మళ్లింపులతో రాష్ట్ర ఖజానా దివాళా అంచున నిలిచిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆదాయ వనరులను సమర్థవంతంగా సమీకరించుకుంటూ, అనవసర ఖర్చులకు కళ్లెం వేస్తూ ఆర్థిక నిర్వహణను పకడ్బందీగా చేపట్టింది. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ ఖజానాను స్వయం సమృద్ధి దిశగా నడిపించడంలో ఆర్థిక శాఖ విజయం సాధించింది. ఓవర్‌డ్రాఫ్ట్ అనే పదం వినపడకుండా సొంత రాబడులతో రాష్ట్ర రథాన్ని ముందుకు తీసుకెళ్తున్న ప్రస్తుత ఆర్థిక నిర్వహణే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రగతికి అసలైన వెన్నెముకగా నిలుస్తోంది.

## విశాఖలో మల్లారెడ్డి వర్సిటీ

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 30 పెన్ పవర్:** తెలంగాణలో బలమైన ఇంజనీరింగ్, మెడికల్ , ప్రైవేట్ విశ్వవిద్యాలయ వ్యవస్థను నిర్మించిన బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి చామకూర మల్లా రెడ్డి.. ఇప్పుడు తన దృష్టిని ఆంధ్రప్రదేశ్ వైపు సారిస్తున్నారు. తెలంగాణలో మల్లా రెడ్డి యూనివర్సిటీ'తో పాటు డీమ్డ్ విశ్వవిద్యాలయ హోదాతో విద్యా రంగాన్ని ఏలిన మల్లా రెడ్డి గ్రూప్, ఆంధ్రప్రదేశ్‌లో తన విద్యా వ్యాపారాన్ని అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఏపీలోని ప్రధాన నగరాలు, ఉమ్మడి జిల్లాలను లక్ష్యంగా చేసుకుని రీజినల్ క్యాంపస్‌లు, శాటిలైట్ క్యాంపస్‌లు , ఆఫ్-క్యాంపస్ సెంటర్ల ఏర్పాటుకు మల్లా రెడ్డి విద్యా సంస్థల యాజమాన్యం ప్రణాళికలను వేగవంతం చేసింది.ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా ఏపీ ఐటీ, ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో మల్లా రెడ్డి డీమ్డ్ యూనివర్సిటీ ఆఫ్-క్యాంపస్ పేరుతో భారీ ఆఫ్-క్యాంపస్ సెంటర్‌ను ఇప్పటికే ప్రారంభించారు. యూజీసీ అనుమతులతో ఏర్పాటు చేసిన ఈ క్యాంపస్‌లో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్ విభాగాల్లో అత్యాధునిక కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. విశాఖతో పాటు రాజధాని అమరావతి పరిధిలోని విజయవాడ, గుంటూరు బెల్ట్‌తో పాటు రాయలసీమ కేంద్రమైన తిరుపతి, కర్నూలు జిల్లాల్లోనూ కొత్త క్యాంపస్‌ల నిర్మాణానికి భూముల సేకరణ, అనుమతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తున్నట్లు సమాచారం. తిరుపతిలో ఓ కాలేజీని కొని ఇప్పటికే ఆఫ్ క్యాంపస్ ను ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల స్థాపనకు ఇస్తున్న ప్రోత్సాహకాలు మల్లా రెడ్డి గ్రూప్‌కు కలిసివస్తున్నాయి. తెలంగాణకు చెందిన వేలాది మంది ఏపీ విద్యార్థులు ప్రతిఏటా మల్లా రెడ్డి విద్యాసంస్థల్లో చేరుతున్నందున నేరుగా ఏపీలోని స్థానిక ప్రాంతాల్లోనే నాణ్యమైన మౌలిక వసతులతో క్యాంపస్‌లను అందుబాటులోకి తెస్తే డిమాండ్ మరింత పెరుగుతుందని యాజమాన్యం అంచనా వేస్తోంది. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఎఐ , డేటా సైన్స్, పారామెడికల్ . లైఫ్ సైన్సెస్ కోర్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఏపీ విద్యార్థులను ఆకట్టుకునే వ్యూహంతో అడుగులు వేస్తున్నారు.మల్లా రెడ్డి విద్యా సంస్థల ఈ అగ్రెసివ్ నెట్‌వర్క్ విస్తరణతో ఆంధ్రప్రదేశ్‌లోని సంప్రదాయ ప్రైవేట్ కాలేజీలు , కార్పొరేట్ విద్యా సంస్థలకు గట్టి పోటీ ఎదురుకాబోతోంది. పొలిటికల్ ఇమేజ్, బ్రాండ్ మార్కెటింగ్, తక్కువ రుసుములతో కూడిన హామీలు, ప్లేస్‌మెంట్స్ నెట్‌వర్క్‌ను చూపించి ఏపీ ఉన్నత విద్యా మార్కెట్‌లో తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని మల్లా రెడ్డి గ్రూప్ చూస్తోంది. రాబోయే రెండు మూడేళ్లలో ఏపీలోని ప్రధాన జిల్లాలన్నింటికీ తమ విద్యా నెట్‌వర్క్‌ను విస్తరించి, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తిరుగులేని విద్యా సామ్రాజ్యంగా ఎదగడమే లక్ష్యంగా మల్లా రెడ్డి తన ప్లాన్‌ను అమలు చేస్తున్నారు

# కల్కి 2’లో సుమతి పాత్ర ఏంటి?.. దీపిక ఎగ్జిట్‌తో మరింత ఆసక్తికరంగా మారిన కథ

ప్రభాస్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ‘కల్కి 2898 ఏడీ’ సినిమాకు కొనసాగింపుగా రాబోతున్న ‘కల్కి 2’పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. తొలి భాగంలో కీలకంగా నిలిచిన సుమతి పాత్ర సీక్వెల్‌లో ఎలా ఉండబోతోందన్న అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ పాత్రను తొలి సినిమాలో దీపికా పదుకొణే పోషించగా.. ఆమె సీక్వెల్ నుంచి తప్పుకోవడంతో సుమతి పాత్ర భవితవ్యంపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**సుమతి పాత్ర చుట్టూనే తొలి భాగం కథ**

‘కల్కి 2898 ఏడీ’ కథలో సుమతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఆమె గర్భంలో పెరుగుతున్న శిశువు భవిష్యత్తులో కల్కి అవతారంగా మారుతాడనే అంశాన్ని కథలో కీలకంగా చూపించారు. దీంతో సుమతిని రక్షించేందుకు జరిగే ప్రయత్నాలు, ఆమెను వెంబడించే శక్తుల మధ్య సంఘర్షణ కథలో ప్రధాన అంశంగా నిలిచింది.





దీపికా పదుకొణే ఈ పాత్రలో నటించారు. అయితే ‘కల్కి 2’ నిర్మాణానికి సంబంధించిన విషయాల్లో ఆమె ప్రాజెక్ట్ నుంచి బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. దీంతో సుమతి పాత్రను కొనసాగించేందుకు మరో నటిని ఎంపిక చేస్తారా? లేక తొలి భాగంలోనే ఉన్న దృశ్యాలతో పాత్రను ముగిస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



**కొత్త పాత్రలు ఉండవన్న దర్శకుడి వ్యాఖ్యలు**

‘కల్కి 2’లో కొత్తగా పెద్దగా కొత్త పాత్రలను పరిచయం చేయడం లేదని దర్శకుడు నాగ్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత ప్రాధాన్యం తెచ్చాయి. తొలి భాగంలో పరిచయమైన పాత్రలే సీక్వెల్‌లోనూ కొనసాగుతాయని ఆయన పేర్కొన్నట్లు సమాచారం.దీంతో సుమతి పాత్ర విషయంలో చిత్రబృందం ఎలాంటి నిర్ణయం తీసుకుందనే ఆసక్తి పెరిగింది. ఒకవేళ సుమతి పాత్రలో మరో నటిని తీసుకున్నా.. అది కొత్త పాత్ర కాకుండా ఇప్పటికే ఉన్న పాత్రకు కొనసాగింపుగానే పరిగణించే అవకాశం ఉంది.

**కథలో కీలక మలుపు ఉంటుందా?**

దీపికా పదుకొణే తప్పుకోవడం నేపథ్యంలో సుమతి పాత్రను కథ ప్రారంభంలోనే ముగిస్తారా? లేక ఆమె కథను మరో మలుపుతో ముందుకు తీసుకెళ్తారా? అనే విషయంపై ప్రస్తుతం స్పష్టత లేదు. దీనిపై సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో వివిధ రకాల చర్చలు జరుగుతున్నాయి.

మరోవైపు ‘కల్కి 2’లో ప్రభాస్ పోషిస్తున్న భైరవ, కమల్ హాసన్ పాత్ర యాస్కిన్, అమితాబ్ బచ్చన్ పోషిస్తున్న అశ్వత్థామ పాత్రల మధ్య సంఘర్షణ మరింత కీలకంగా ఉండబోతుందనే అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సుమతి పాత్ర కథలో ఎంతవరకు కొనసాగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

**థియేటర్లలోనే అసలు సమాధానం?**

సినిమాకు సంబంధించిన కీలక కథాంశాలను చిత్రబృందం బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సుమతి పాత్రకు సంబంధించిన విషయాల్లోనూ ఇప్పటివరకు అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడికాలేదు. అందువల్ల ప్రస్తుతం వినిపిస్తున్న అంశాలను ఊహాగానాలుగానే చూడాలి.సుమతి పాత్రకు ఎలాంటి ముగింపు ఇస్తారు? ఆమె కథ ‘కల్కి 2’లో ఏ మలుపు తీసుకుంటుంది? అనే ప్రశ్నలకు సినిమా విడుదలైన తర్వాతే స్పష్టమైన సమాధానం లభించే అవకాశం ఉంది. ఇప్పటికే ‘కల్కి 2’పై ఉన్న అంచనాలకు ఈ అంశం మరింత ఆసక్తిని జోడిస్తోంది.

## వన్డేల్లో రోహిత్ శర్మ అరుదైన ఘనత.. 12 వేల పరుగుల క్లబ్‌లో హిట్‌మ్యాన్

ఈ ఘనత సాధించిన భారత మూడో క్రికెటర్‌గా రికార్డ్

వేగంగా ఈ మైలురాయి చేరిన రెండో ఆటగాడిగా హిట్‌మ్యాన్

సచిన్, కోహ్లీల తర్వాత ఈ క్లబ్‌లో చేరిన భారత బ్యాటర్

గౌహతిలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత



భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ తన పేరిట మరో అరుదైన మైలురాయిని లిఖించుకున్నాడు. వన్డే క్రికెట్‌లో 12,000 పరుగుల మార్కును అధిగమించాడు. గువాహటి బర్సపరా స్టేడియంలో వెస్టిండీస్‌తో బుధవారం జరిగిన రెండో వన్డేలో ఈ ఘనత సాధించాడు. ఈ అరుదైన క్లబ్‌లో చేరిన మూడో భారత బ్యాటర్‌గా, ప్రపంచవ్యాప్తంగా ఏడో ఆటగాడిగా నిలిచాడు.

రోహిత్ శర్మ కేవలం 282 ఇన్నింగ్స్‌లలోనే 12 వేల పరుగుల మైలురాయిని చేరుకోవడం గమనార్హం. తద్వారా వన్డేల్లో అత్యంత వేగంగా ఈ ఘనతను అందుకున్న రెండో ఆటగాడిగా అతను రికార్డు నెలకొల్పాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ (242 ఇన్నింగ్స్‌లు) అగ్రస్థానంలో ఉండగా, 300 ఇన్నింగ్స్‌లలో ఈ ఫీట్ సాధించిన సచిన్ టెండూల్కర్‌ను రోహిత్ అధిగమించాడు. భారత ఆటగాళ్లలో సచిన్, కోహ్లీ తర్వాత ఈ మైలురాయిని చేరిన క్రికెటర్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. ప్రస్తుత మ్యాచ్‌లో అద్భుతమైన ఫామ్‌ను కనబరిచిన రోహిత్, అర్ధ సెంచరీతో రాణించాడు. తన కెరీర్‌లో ఇప్పటివరకు అతను 34 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలు నమోదు చేశాడు. వన్డేల్లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక ఆటగాడిగా, అత్యధిక వ్యక్తిగత స్కోరు (264 నాటౌట్) సాధించిన బ్యాటర్‌గా రోహిత్ పేరిట అసాధారణ రికార్డులు ఉన్నాయి.

## హాకీలో ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్.. కొరియాకు షాక్, గోల్డ్ కోసం చైనాతో పోరు!

జపాన్ వేదికగా జరుగుతున్న 2026 ఆసియా క్రీడలలో భారత మహిళల హాకీ జట్టు అద్భుత ప్రదర్శనతో చరిత్ర సృష్టించింది. ఉత్కంఠభరితంగా సాగిన సెమీఫైనల్ పోరులో పటిష్టమైన దక్షిణ కొరియా జట్టును 2-0 గోల్స్ తేడాతో ఓడించి ఘన విజయం సాధించింది. ఈ విజయంతో సలీమా టెటే నేతృత్వంలోని భారత వనితలు నేరుగా ఫైనల్‌లోకి ప్రవేశించడమే కాకుండా, స్వర్ణ పతకం కోసం చైనాతో తలపడేందుకు రెడీ అయ్యారు.

**ఇషికా గోల్‌తో వీడిన డెడ్‌లాక్.. అదరగొట్టిన ఇండియా:**

మొదటి మూడు క్వార్టర్ల పాటు ఇరు జట్ల మధ్య నువ్వా నేనా అన్నట్లు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో సౌత్ కొరియా డిఫెన్స్ చాలా పటిష్టంగా ఉండడంతో ఎలాంటి గోల్స్ నమోదు కాలేదు. కానీ మ్యాచ్ తారాస్థాయికి చేరుకున్న తరుణంలో.. 44వ నిమిషంలో టీమిండియా ప్లేయర్ ఇషికా అద్భుతమైన గోల్ సాధించి జట్టుకు గోల్స్ ఖాతా తెరిచింది. సుదీర్ఘంగా కొనసాగిన డెడ్‌లాక్‌ను బ్రేక్ చేసిన ఈ గోల్ మ్యాచ్ స్వరూపాన్ని పూర్తిగా మార్చేసింది.

**కెప్టెన్ సలీమా టెటే సూపర్ రన్.. భారత్ డబుల్ లీడ్:**

ఇక ఆ తరువాత నాలుగో, చివరి క్వార్టర్‌లో భారత జట్టు మరింత దూకుడు పెంచింది. జట్టు కెప్టెన్ సలీమా టెటే మిడ్-ఫీల్డ్ నుంచి ఎంతో చాకచక్యంగా డ్రిబ్లింగ్ చేస్తూ కొరియా షూటింగ్ సర్కిల్‌లోకి మెరుపు వేగంతో దూసుకెళ్లింది. ఆమె సృష్టించిన అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఇండియా ఆధిక్యాన్ని 2-0కి పెంచారు. చివరి వరకు ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా అద్భుతమైన డిఫెన్స్‌తో మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు.

**స్వర్ణ పతక పోరులో చైనాతో ఢీ:**

ఈ సెమీఫైనల్ విజయంతో ఆసియా క్రీడల ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జట్టు, పసిడి పతకం కోసం చైనా జట్టుతో తలపడనుంది. గ్రూప్ దశ నుంచి అజేయంగా దూసుకొస్తున్న ఇండియన్ హాకీ అమ్మాయిలు, ఫైనల్‌లోనూ అదే జోరును కొనసాగించి దేశానికి స్వర్ణ పతకం అందించాలని కోట్లాది మంది భారతీయులు కోరుకుంటున్నారు.




Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965